PRGI NO.TELTEL/2010/33275

# ప్రజా కలం

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.in
epaper.prajakalam.in
paperboy.com, www.magzter.com




మంగళవారం | 14-04- 2026 సంపుటి: 17, సంచిక: 12, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## మహిళా రిజర్వేషన్లకు
# సంపూర్ణ మద్దతు

మొదటి పేజీ తరువాయి...

ముడి పెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని తెలిపారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న విధంగా ఏకపక్షంగా 50 శాతం సీట్ల పెంపు అమలు చేస్తే ఉత్తరాది రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యం లభించి, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికే సీట్లలో ఉన్న వ్యత్యాసం మరింత పెరిగి, రాజకీయ సమతుల్యత దెబ్బతింటుందని వివరించారు. చిన్న రాష్ట్రాలు రాజకీయంగా బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు దేశ ఐక్యతకు ముప్పు కలిగించే అవకాశం ఉందని పేర్కొంటూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం దేశానికి అనుకూలం కాదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పెంపు వంటి కీలక అంశంపై ముందుగా స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి, వారి నివేదిక ఆధారంగా పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపి తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల శాసనసభల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో జనాభా లెక్కల (సెన్సస్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి ఉండడం అవసరమని తెలిపారు. 2028 నాటికి పూర్తి సమాచారం అందుబాటులోకి వచ్చిన తర్వాత సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధానంగా తోడ్పడుతున్నాయని, పన్నుల రూపంలో అధిక ఆదాయం అందిస్తున్నాయని గుర్తుచేశారు. అలాంటి రాష్ట్రాలకు ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి, సమాన ప్రాతినిధ్యం, రాజకీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని హైబ్రీడ్ మోడల్‌ను అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతూ, ఈ అంశంపై విస్తృత చర్చ అవసరమని అభిప్రాయపడ్డారు.

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు.

"నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది.

ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది.

ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు.

ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరవైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ ఢ రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాలో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం. ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది.

రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం. మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. జిల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం.

తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం.

భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం."అని వివరించారు

## ఆ ప్రాంతంలోకి వస్తే నాశనమే..

మొదటి పేజీ తరువాయి...

ఇరాన్ పోర్టులకు వెళ్లే నౌకలను అడ్డుకోవాలని, ఆ దేశ ఆయిల్ ఎగుమతులను పూర్తిగా నిలిపివేయాలనేది ట్రంప్ ప్లాన్. ఈ దిగ్బంధనం యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుందనడంలో సందేహం లేదు. అందుకే నాటో దేశాలు ఈ ప్రణాళికకు దూరంగా ఉన్నాయి. నాటో దేశాలు మద్దతు ఇవ్వకపోవడంతో అమెరికా ఒంటరిగానే ముందుకు వెళ్లే అవకాశం కనిపిస్తోంది. ఈ నిర్ణయం అమెరికా- ఇతర నాటో దేశాల మధ్య విభేదాలను మరింత పెంచే అవకాశం కనిపిస్తోంది.

**మేం శాంతిని కోరుకుంటున్నాం.. యుద్ధానికీ సిద్ధంగానే ఉన్నాం: ఇరాన్ రాయబారి**

ఇస్లామాబాద్‌లో అమెరికాతో జరిగిన శాంతి చర్చలు విఫలమైనప్పటికీ, తమ డిమాండ్లను అంగీకరిస్తే మరోసారి చర్చలకు సిద్ధమేనని భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీ పేర్కొన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సైనిక సామర్థ్యాల గురించి అమెరికా ఇప్పుడు ఓ అవగాహనకు వచ్చి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఇరాన్ తన శక్తిని నిరూపించిందని అన్నారు. హోర్ముజ్ జలసంధి ఇరాన్ ప్రాదేశిక జలాల్లోనే ఉందని, దానిని కాపాడుకోవడానికి తమకున్న హక్కులను వినియోగించుకుంటామని ఫతాలీ అన్నారు. ఇరాన్ పూర్తిగా శాంతి చర్చలకు కట్టుబడి ఉందని, అలాగే సైనిక చర్యలకు కూడా సిద్ధంగానే ఉందని పేర్కొన్నారు. టెహ్రాన్ శక్తి ఏమిటో అమెరికాకు తెలుసని వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు, జాతీయ ప్రయోజనాల కోసమే ఇస్లామాబాద్‌లో తమ ప్రతినిధి బృందం 21 గంటల పాటు అమెరికా బృందంతో చర్చలు జరిపిందన్నారు. అణు సమస్యలు, యుద్ధ నష్టపరిహారం, ఆంక్షల ఉపశమనం వంటి మూడు డిమాండ్లను తమ బృందం అమెరికా ముందు ఉంచిందని, వాటిని అగ్రరాజ్యం అంగీకరించకపోవడంతో చర్చలు విఫలమయ్యాయని ఫతాలీ తెలిపారు. తమ దేశంపై అమెరికా-ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల 3375 మంది పౌరులు మరణించారని, భారీగా ఆస్తి నష్టం కూడా సంభవించిందని పేర్కొన్నారు.

## అంగన్వాడీల సేవలు అమూల్యం

మొదటి పేజీ తరువాయి...

పనిచేయా లని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు.

ఓమంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు.

ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

## హర్మ్యూజ్ గుండా వెళ్లే భారత చమురు నౌకలకు నో టోల్ ఫీజు

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీ న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇరాన్, భారత్ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుత క్లిష్ట సమయంలోనూ సానుకూల సంబంధాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. భారత్‌తో ఉన్న మైత్రి కారణంగా రవాణా ఉచితంగా సాగుతోందని అన్నారు. అమెరికాతో చర్చలు పునఃప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కానీ తమ డిమాండ్లకు అనుకూలంగా స్పందించాలని స్పష్టంచేశారు. మా షరతులను అమెరికా అంగీకరిస్తే మరో విడత చర్చలు సాధ్యమవుతాయని అన్నారు. ఇటీవల తాత్కాలిక యుద్ధ విరమణ అనంతరం చర్చల సందర్భంగా అమెరికా అంగీకార యోగ్యం కాని డిమాండ్లు తమ ముందు ఉంచిందని పేర్కొన్నారు. అందుకే చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందని చెప్పారు.

# 21వ శతాబ్దం మహిళలదే..

మొదటి పేజీ తరువాయి...

మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు. 'మహిళా సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు.

పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు.

దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాంది పలకాలని ఆ లేఖలో కోరారు.

# రేవంత్‌రెడ్డికి అవగాహన లేదు



- డీలిమిటేషన్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డికి అవగాహన లేదు
- మేమే దక్షిణాదిలోనే ఉన్నాం.. అన్యాయం జరగనివ్వం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం) : డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన లేదని తెలిపారు. డీలిమిటేషన్ తో దక్షిణది రాష్ట్రాలకు అన్యాయం జరగలేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మేము దక్షిణాదిలోనే ఉన్నాం.. అన్యాయం జరగనివ్వమని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతోందని చెప్పారు. డీలిమిటేషన్ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్ పార్టీని కిషన్ రెడ్డి కోరారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్ రెడ్డినే వదిలేస్తున్నానని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**50 శాతం సీట్ల పెంపుతో దక్షిణాదికి నష్టమేంటి?: బండి సంజయ్**

లోక్‌సభ సీట్లను రాష్ట్రాల వారీగా 50 శాతం పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టమేమిటని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజల్లో లేనిపోని భయాలను సృష్టిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.

ఈ అంశంపై నిజాలను చెప్పాల ని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడకూడదని, వాస్తవాల ను ప్రజలకు తెలియజేయడం అవసరమని అన్నారు. విభజన అనే అంశం కాంగ్రెస్ పార్టీ స్వభావంలోనే ఉందని బండి సంజయ్ ఆగ్ర హం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మనుషు లతో కాకుండా డబ్బుతోనే సంబంధాలు ఉంటాయని తీవ్ర వ్యాఖ్యలుచేశారు.సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి, మీరు కూడా మాజీ సీఎం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారా?అని ప్రశ్నిం చారు. కేసీఆర్, రేవంత్ మధ్య తేడా ఇప్పుడు ప్రజలకు అర్థమైందని వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్ పోస్టులు.. కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు

హైదరాబాద్, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడి మొబైల్ ఫోన్ల కొనుగోలు విషయంలో నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారంటూ కేసీఆర్‌కుమంత్రి లీగల్ నోటీసు పంపారు. రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కేసీఆర్‌కు ఈ నోటీసును సీతక్క తరపు అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ పంపించారు. అంగన్వాడి మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని మంత్రి నోటీసులో తెలిపారు. టెండర్ ఇవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో తనకు ఎలాంటి సంబంధం లేదని మంత్రి సీతక్క వివరించారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు మాత్రమే ఉన్నప్పటికీ, అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, ఆధారాలు లేని ఆరోపణలని సీతక్క పేర్కొన్నారు.

## తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



నిజామాబాద్, ఏప్రిల్ 13: రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్య లు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడు తూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఇబ్బందు లు ఉన్న విషయం పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసని అన్నారు. కొంచెం ఓపిక పట్టాలని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని స్పష్టం చేశారు. కేటీఆర్ రెండు విషయాలు స్పష్టంగా ఒప్పుకు న్నారని.. దోపిడీ దౌర్జన్యం చేశామని అంగీకరిం చారని మహేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యం లో ఎవరైనా పాదయాత్ర చేయవచ్చని.. స్వాగతి స్తామని తెలిపారు. అయితే పాదయాత్రలో ప్రజల కు వాస్తవాలు చెప్పాలని సూచించారు.

గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. సింగరే ణిలో విద్యుత్ కొనుగోళ్లలో బీఆర్ఎస్ అవినీతి చెరిపేస్తే చెదిరేది కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి భారతీయ జనతా రాష్ట్ర సమితిగా మార్చినా తమకు ఇబ్బంది లేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. కవితకు తమకు ఏంటి సంబంధం అని ప్రశ్నించారు. ప్రజాస్వా మ్యంలో ఎవరు పార్టీ పెట్టుకున్నా స్వాగతిడ స్తామన్నారు. వారి కుటుంబ వాటాల పంచాయి తీని తమపై అంటగట్టవద్దని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## లవ్ జిహాద్ కేసుపై బండి సంజయ్
# ఘాటు స్పందన

హైదరాబాద్, ఏప్రిల్13: నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు..**

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు.

**ఉద్యోగుల భద్రతపై ఆందోళన..**

ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులులఒంటరిగా ఉండకుండావారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు.



**సోషల్ మీడియా ప్రస్తావన..**

పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

**కంపెనీల బాధ్యత..**ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్య ధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపా తంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 14-04- 2026 | సంపుటి: 17, సంచిక: 12, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

### మహిళా రిజర్వేషన్లకు

# సంపూర్ణ మద్దతు




## డీలిమిటేషన్‌ను హడావుడిగా చేయొద్దని కేంద్రానికి హెచ్చరిక

**ఉత్తర-దక్షిణ అసమానతలపై తీవ్ర ఆందోళన**

**50% సీట్ల పెంపు దేశానికి ప్రమాదకరమని వ్యాఖ్య**

**అఖిలపక్ష సమావేశం అవసరమని సీఎం రేవంత్ డిమాండ్**

**నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచన**

**జనగణన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయం**

**చిన్న రాష్ట్రాల హక్కులు కాపాడాలని పిలుపు**

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం) : దేశంలో నియోజకవర్గాల పెంపు, పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విధానంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, దేశ సమగ్రతను కాపాడే విధంగా జీఎస్‌డీపీ ఆధారిత హైబ్రీడ్ మోడల్‌ను అమలు చేయాలని సూచించారు. ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచే ప్రతిపాదనలో భాగంగా 272 కొత్త సీట్లు చేర్చాలని భావిస్తే, వాటిలో 136 సీట్లను ప్రస్తుత ప్రాతిపదిక (ప్రోరేటా విధానం) ప్రకారం కేటాయించాలని, మిగిలిన 136 సీట్లను దేశ స్థూల ఆర్థిక ఉత్పత్తి ఆధారంగా రాష్ట్రాలకు కేటాయించాలని ప్రతిపాదించారు. దేశ ఆర్థికాభివృద్ధికి అధికంగా తోడ్పడుతున్న రాష్ట్రాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం సమతుల్య నిర్ణయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని పూర్తిగా సమర్థిస్తూ, ఈ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. అయితే మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పెంపు అంశంతో కలిపి ఒకే బిల్లుగా ముందుకు తేవడం సరైన విధానం కాదని విమర్శించారు. ఇవి రెండూ వేర్వేరు అంశాలని, ఒక్కదానితో ఇంకొకటి

తరువాయి 2వ పేజీలో...

### భూ పరిపాలనకు కొత్త దిక్సూచి

# భూభారతి

## చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

- **ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన**
- **70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్**
- **3.80 లక్షల మందికి పాస్‌బుక్‌లు జారీ**
- **పాతసర్వే పద్ధతులకు స్వస్తి-రోవర్లతో సర్వే**
- **ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్**
- **రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం) : ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు.

ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని,

తరువాయి 2వ పేజీలో...



### ఆ ప్రాంతంలోకి వస్తే

# నాశనమే..

## ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..


- అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి..
- ఇరాన్ పోర్ట్‌లకు వెళ్లే, బయటకు వచ్చే అన్ని నౌకలను అడ్డుకుంటాం

వాషింగ్టన్ : అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్‌కు మరో కఠిన హెచ్చరిక జారీ చేశారు. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 7:30 గంటల నుంచి హోర్ముజ్ దిగ్బంధనం ప్రారంభమైందని తెలిపారు. ఇరాన్ ఓడ రేవుల వైపు వెళ్లే అన్ని నౌకలను అమెరికా సైన్యం అడ్డుకుంటోంది. ఇందుకోసం అమెరికా నౌకాదళం భారీగా దళాలను మోహరించింది. ఇరాన్ పోర్ట్‌లకు వెళ్లే, బయటకు వచ్చే అన్ని నౌకలను అడ్డుకుంటామని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అలాగే ఇరానేతర పోర్టులకు వెళ్లి, వచ్చే వాటికి అంతగా ఆటంకాలు కలిగించబోమని తెలిపింది. అమెరికా విధించిన దిగ్బంధనం వైపు వచ్చే ఇరాన్ నౌకలను నాశనం చేస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ట్రంప్ తెలిపారు. అవి ఇప్పుడు సముద్ర గర్భంలో ఉన్నాయన్నారు. ఇరాన్ వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్‌ను ఇప్పటివరకు అమెరికా లక్ష్యంగా చేసుకోలేదని , వాటిని పెద్ద ముప్పుగా తాము భావించడం లేదని అన్నారు. ఒకవేళ అవి అమెరికా విధించిన దిగ్బంధనం వైపు వస్తే నాశనం చేస్తామన్నారు. కాగా, తమ ఓడరేవులను దిగ్బంధిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. తాము గల్ఫ్ దేశాల ఓడరేవులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.

**అమెరికాకు నాటో దేశాల షాక్..**

అమెరికా-ఇరాన్ యుద్ధం కీలక దశలోకి చేరిన సమయంలో అగ్రరాజ్యానికి నాటో మిత్ర దేశాలు షాక్ ఇచ్చాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన హోర్ముజ్ దిగ్బంధనానికి నాటో మిత్రదేశాలు మద్దతు ఇవ్వడానికి నిరాకరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికలో తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశాయి. ఇస్లామాబాద్‌లో జరిగిన శాంతి చర్చలు ఫలించకపోవడంతో, హోర్ముజ్‌లో రవాణాను పూర్తిగా నిరోధించడానికి అమెరికా సైన్యం ఇతర దేశాలతో కలిసి పనిచేస్తుందని ట్రంప్ అన్నారు. నాటోలోని కీలకమైన బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు హోర్ముజ్ దిగ్బంధనంలో పాల్గొనబోమని ప్రకటించాయి. తమ ప్రాధాన్యం హోర్ముజ్ తెరిచి ఉండడమేనని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తేల్చి చెప్పారు. ప్రపంచ చమురులో దాదాపు 20% హోర్ముజ్ మార్గం ద్వారా సరఫరా అవుతుంది. ఈ మార్గం పూర్తిగా మూసివేస్తే ఇంధన సంక్షోభం మరింత పెరుగుతుంది. అందుకే యూరప్ దేశాలు దిగ్బంధనం కంటే స్వేచ్ఛా రవాణాకే ప్రాధాన్యం ఇస్తున్నాయి.

తరువాయి 2వ పేజీలో...



### హర్ముజ్ గుండా వెళ్లే భారత చమురు నౌకలకు

## నో టోల్ ఫీజు

**ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీ**

న్యూఢిల్లీ: హర్ముజ్ జలసంధి గుండా వెళ్లే భారతీయ చమురు ట్యాంకర్ల నుంచి తాము ఎలాంటి టోల్ ఫీజును వసూలు చేయడం లేదని ఇరాన్ స్పష్టంచేసింది.

తరువాయి 2వ పేజీలో...

### 21వ శతాబ్దం

# మహిళలదే..

**కొత్త చరిత్రను లిఖించనున్నాం**

- దశాబ్దాల నిరీక్షణకు ముగింపు
- మహిళా రిజర్వేషన్ల చట్టంపై ప్రధాని మోదీ
- మహిళల ఆలోచనలకు కొత్తరూపు
- మహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకం
- 2029లోగా రిజర్వేషన్లు అమలు



న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని,

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




### రేవంత్‌రెడ్డికి

# అవగాహన లేదు



- డీలిమిటేషన్‌పై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- రేవంత్ రెడ్డికి అవగాహన లేదు
- మేమే దక్షిణాదిలోనే ఉన్నాం.. అన్యాయం జరగనివ్వం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2లో



### అంగన్వాడీల సేవలు

# అమూల్యం

**రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి : అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు**

**పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది**

**యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు**

**నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది**

**అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం, ఏప్రిల్ 13 (ప్రజాకలం) : సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా రేవంత్ సర్కారు మరో ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్ళు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా

తరువాయి 2వ పేజీలో...

ప్రజా కలం
మంగళవారం, ఏప్రిల్ 14, 2026

# అన్ని రంగాలపై యుద్ధప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాలేదు.అవి గ్లోబల్ సప్లై చైన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. యుద్ధం అనేది మానవ సమాజానికి అత్యంత ప్రమాదకరం. చరిత్రలో జరిగిన ప్రపంచ యుద్ధాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. యుద్ధం వల్ల కేవలం రెండు దేశాలకే కాదు, మొత్తం ప్రపంచానికే కోలుకోలేని నష్టం జరిగి ఆర్థిక సంక్షోభంలోకి అనివార్యంగా నెట్టబడతాయి. యుద్ధం వల్ల జరిగే ప్రధాన నష్టం ప్రాణనష్టం. లక్షలాది మంది సైనికులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతారు. అనేక కుటుంబాలు తమ బంధువులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతాయి. రెండోది ఆర్థిక నష్టం. యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. పరిశ్రమలు, వ్యవసాయం నిలిచిపోతాయి. ప్రభుత్వాలు రక్షణ ఖర్చుల కోసం భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తుంది.మూడవది మౌలిక సదుపాయాల నష్టం. యుద్ధ సమయంలో రహదారులు, వంతెనలు, భవనాలు ధ్వంసమవుతాయి. విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరమైన సేవలు నిలిచిపోతాయి. నాలుగోది శరణార్థుల సమస్య. యుద్ధం కారణంగా ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇరాన్?లో ఇప్పటికే ప్రజలు సంక్షోభంలో బతుకుతున్నారు.ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం, భారతదేశ ముడి చమురు దిగుమతుల్లో 50 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధి ప్రస్తుతం ఒ ప్రమాదకరమైన మలుపులో ఉంది. జల సంధి అధికారికంగా మూసివేయకపోయినా అక్కడ పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, దాడులకు భయంతో షిప్పింగ్ కార్యాకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 4500 భారతీయ ఎగుమతిదారులు, 1800 మంది దిగుమతిదారులు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నారు. షిప్పింగ్ కంపెనీలు ఇప్పుడు వార్ రిస్క్ సర్ఛార్జ్, ఎమర్జెన్సీ ఫ్యూయల్ సర్ఛార్జ్ వంటి కొత్త పన్నులను విధిస్తున్నాయి. దీని వల్ల కంటైనర్ రవాణా ఖర్చు ఏకంగా రెండు వేల నుంచి మూడు వేల డాలర్ల వరకు పెరిగింది షిప్పింగ్ ఆలస్యం వల్ల వస్తువులు చేరడానికి పట్టే సమయంలో మరో పది నుంచి ఇరవై రోజులు పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమొబైల్ విడిభాగాల మార్కెట్ అయిన ఢిల్లీలోని కశ్మీర్ గేట్‌లోని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్, రబ్బర్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలు పెరిగాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం విడిభాగాల తయారీ ఖర్చు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఇంధన ధరల పెరుగుదల వల్ల ఫ్యాక్టరీల్లో కార్మికులు స్వగ్రామాలకు తరలిపోతుండటంతో ఉత్పత్తి కుంటుపడింది. రబ్బర్ విడిభాగాల తయారీ ఖర్చు పది నుంచి 16 రూపాయలకి పెరగగా, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ప్లాస్టిక్ వస్తువుల ధరలు రెట్టింపు అవుతున్నాయి. దీనికి తోడు హుర్మాజ్ జలసంధి వద్ద సుమారు 2,300 పెట్రోలియం కంటైనర్లు నిలిచిపోవడం వల్ల సప్లై పూర్తిగా దెబ్బతింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి తయారీదారులు ధరలను పెంచడం అనివార్యమని ప్రకటించారు. ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల కార్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఐదు శాతం నుంచి ఆరు శాతం వరకు పెరగనున్నాయి. మెర్సిడెస్ బెంజ్, ఆడి వంటి సంస్థలు ఇప్పటికే రెండు శాతం ధరల పెంపును ప్రకటించాయి. షూస్, ప్లాస్టిక్ ఆధారిత దుస్తుల ధరల 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.వాహన తయారీ సంస్థలు పాండమిక్ సమయంలో చేసినట్టుగానే క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. అల్యూమినియం, కాపర్, ఎలక్ట్రానిక్ విడిభాగాల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మార్గాలను అన్వేషిస్తున్నాయి. అయినప్పటికీ భారత్ విడిభాగాలు దిగుమతుల్లో చైనా వాటా 30 శాతంగా ఉంది. జర్మనీ, దక్షిణ కొరియా నుంచి కూడా దిగుమతులు పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల నియంత్రణ అనేది తయారీదార్లకు ఒక సవాల్‌గా మారింది. నేటి పరిస్థితులు చూస్తుంటే 1970 నాటి అంతర్జాతీయ సంక్షోభాన్ని గుర్తు తెస్తుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం చమురు మాత్రమే కాదు, టైల్స్, పేపర్, పెట్రోకెమికల్ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం గత నెల రోజులుగా తీవ్రస్థాయిలో కొనసాగుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. యుద్ధంపై అమెరికా ఇప్పటికే 27 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. యుద్ధానికి ప్రతి సెకనుకు 10,300 వేల డాలర్స్ ఖర్చు అవుతున్నాయి, ఆయుధాలకు, 320మిలియన్, విమానాలకు 245 మిలియన్, నేవీకి 155 మిలియన్, రక్షణ వ్యవస్థకు 95 మిలియన్ డాలర్లు, దీనివలన భవిష్యత్ లో అమెరికా ఎదుర్కొనే సంక్షోభం గ్రహించి అమెరికా చరిత్రలో తొలిసారి 50 రాష్ట్రాలలో 'నో కింగ్ నో వార్' నినాదంతో లక్షలాది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు యుద్ధం ముగియాలని కోరుకుంటున్నాయి. కానీ అమెరికా అవలంబిస్తున్న విధానాల వలన యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు.హోర్ముజ్ జలసంధి తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి.నాటో కూటమిని ట్రంప్ మద్దతు కోరినా సానుకూల స్పందన లేదు. దీనితో అమెరికా దిక్కు తోచని పరిస్థితుల్లో కూరుకుపోయిందని అర్థమవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ ఇతర గల్ఫ్ దేశాలు అనేక రకాల నష్టాలు ఎదుర్కొంటున్నాయి. తిరిగి కోలుకోవడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పలేం. అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేయడం కొనగిస్తూనే వుంది. పైగా అమెరికాకు చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని హెచ్చరించడంతో లక్షలాది ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ పై నిరంతర దాడులు చేస్తోంది, అయితే యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని భారతదేశం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అన్ని రంగాలలో సంక్షోభం నెలకొంది. యుద్ధ ప్రభావంతో తగ్గిన నౌకల రవాణా వల్ల ముడి సరుకు దిగుమతి తగ్గి రెట్టింపు స్థాయిలో ధరలు పెరిగాయి. ఒక్క ఫార్మా రంగంలోనే మార్చినెలలో రూ. 5000 కోట్లు నష్టం జరిగింది అని అంచనా వేస్తున్నారు. చమురు, గ్యాస్ ధరల పెరుగుదల, ఆహార పదార్థాల కొరత, వలన సామాన్య ప్రజలకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పని పరిస్థితి. వ్యవసాయ రంగంలో కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# పేదల జీవితాల్లో వెలుగులే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు**

**- 513 మందికి రూ.1.62 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**- అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు,దివ్యాంగులకు ల్యాప్‌టాప్‌ల అందజేత**



పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

నిరుపేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్.ఆర్.గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మరియు ఎనిమిదవ పోషణ పక్షం-2026 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని 513 మంది లబ్ధిదారులకు రూ.1.62 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడంతో పాటు,తన పదవీ కాలంలో ఇప్పటివరకు మొత్తం 17 కోట్ల రూపాయల పైచిలుకు సహాయాన్ని పేదలకు అందించామని గుర్తుచేశారు.అలాగే నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందే బాధితుల కోసం మరో 9 కోట్ల రూపాయల విలువైన ఎల్ఓసీ చెక్కులను అందజేశామన్నారు.వైద్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నేడు కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కొనియాడారు. ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు,మందులు మరియు నిపుణులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం కోసం ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలి.ఒకవేళ ఇక్కడ సాధ్యపడని మెరుగైన వైద్యం అవసరమైతే, హైదరాబాద్ నిమ్స్‌లో స్వయంగా వైద్యం చేయించే బాధ్యత తనదే నని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం అంగన్వాడీ టీచర్ల సేవలను మెరుగుపరిచే దిశగా 304 మందికి రూ.42.28 లక్షల విలువైన స్మార్ట్ ఫోన్లను,అలాగే 13 మంది దివ్యాంగుల జీవనోపాధి కోసం రూ.8.60 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లు మరియు ట్యాబ్‌లను పంపిణీ చేశారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచేందుకు టీచర్లు ప్రత్యేక చొరవ చూపాలని,వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ,స్థానిక కౌన్సిలర్లు,సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు శ్రీపాద పెద్దపల్లి గా నామకరణం చేయాలి

**ఏఐసీసీ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ - ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి**

పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)



మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని,ఆయన స్మృత్యర్థం పెద్దపల్లి జిల్లాకు శ్రీపాద పెద్దపల్లి జిల్లాగా నామకరణం చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన శ్రీపాదరావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చౌదరి గౌడ్,కడార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీపాద రావు చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు.శ్రీపాద రావు ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ నివాళి కార్యక్రమంలో కౌన్సిలర్ మొలుగూరి కమల్,గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్,జిల్లా నాయకులు కోల అనిల్,తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, అరగొండ రాజ్ కుమార్,గడ్డం సాయి,మాజీ సర్పంచ్ చందా శంకర్, వెంకటేష్,విజయ్,దళిత నాయకులు సిరిసిల్ల శంకర్,ధర్గుల సతీష్,కనుకుంట్ల సదానందం, రామస్వామి, బాలసాని ప్రవీణ్ గౌడ్,ఆరె తిరుపతి,నితీష్,పూసల మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో 'గాయత్రీ' ప్రభంజనం

**- రాష్ట్రస్థాయి మార్కులతో విద్యార్థుల సత్తా**




పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.కార్పొరేట్ కళాశాలలకు దీటుగా రాష్ట్రస్థాయి మార్కులు సాధించి జిల్లా పేరును నిలబెట్టారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జై హరీష్ 990 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా,కె.అనుశ్రీ 987,బి.శ్రీహర్షిని 980,టి.వర్షిత్ 958,డి.అరుణ్ తేజ 872 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. బైపీసీ విభాగంలో సనాం మెహవీన్ 987 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరచగా,రణ సిఫా 966,వంశిక 951 మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలో వి.లక్ష్మీ ప్రియ 943 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సర ఫలితాల్లోనూ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.సీఈసీ విభాగంలో జి.వర్షిత 451 మార్కులు, సాయి చరణ్ 444 మార్కులు సాధించగా,బైపీసీ విభాగంలో కె.శ్రీ వైష్ణవి 429 మార్కులు సాధించారు.ఎంపీసీ విభాగంలో సాదియా 410 మార్కులతో రాణించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులు జక్కం హరీష్ (ఎంపీసీ),సనా మహ్వీన్ (బైపీసీ) మాట్లాడుతూ తమ విజయానికి కళాశాల యాజమాన్యం,అధ్యాపక బృందం అందించిన ప్రోత్సాహమే కారణమని హర్షం వ్యక్తం చేశారు.కళాశాల చైర్మన్ శ్రీ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే మాతృమూర్తి జ్ఞాపకార్థం చలివేంద్రం

పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)



పట్టణంలోని మాతా శిశు సంరక్షణ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాతృమూర్తి దివంగత విజయలక్ష్మి జ్ఞాపకార్థం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి సహాయకులు మరియు సాధారణ ప్రజల దాహార్తిని తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ తన తల్లి గారి పేరిట ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలకు వెసులుబాటుగా ఉండేలా,పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కౌన్సిలర్ల సహకారంతో మరో రెండు నెలల పాటు ఇలాంటి చలివేంద్రాలను కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ సేవా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్,కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకన్న కళ్యాణం

**- జాతరలో పాల్గొన్న సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు..**




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13( ప్రజా కలం ప్రతినిధి )

ఇబ్రహీంపట్నం మండలంలోని యామపూర్ గ్రామంలో సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జాతరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, సర్పంచ్ నాగేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, వెంకటేశ్వర స్వామి జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు, గ్రామ నాయకులు ఆనంద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**-జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి**




పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి) జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని,ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని,ఇండ్ల గణన,జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,ఈడీఎం కవిత,సి సెక్షన్ సూపరింటెండెంట్ కుమారస్వామి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయం

**- ఘనంగా శ్రీపాదరావు 27వ వర్ధంతి**



పెద్దపల్లి, ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు సేవలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్ కొనియాడారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన శ్రీపాద రావు 27వ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు శ్రీపాద రావు అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుజ్జుల కుమార్,మంథని నర్సింగ్,తూముల సుభాష్ రావు,పాగాల శ్రీకాంత్,పూదరి మహేందర్, అమ్రేష్, నదీం,తిర్రి రాజు,నాంసాని శ్రీనివాస్ తోపాటు నాయకులు శ్రీమాన్,భూతగడ్డ సంపత్,కటికనపల్లి రవి,అమిరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విష పురుగు కాటుతో కూలీ మృతి

పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామంలో విష పురుగు కాటుతో ఒక వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన పట్నం లెనిన్ (42) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం రోజంతా పని ముగించుకుని సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు.స్నానం కోసం వేడి నీళ్లు



పెట్టుకోవాలని పొయ్యి వెలిగించేందుకు కట్టెల వద్దకు వెళ్లగా,అక్కడ పొంచి ఉన్న ఏదో విష పురుగు అతడిని కుట్టింది.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతడిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడ లెనిన్‌ను పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.మృతుడి భార్య వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**



పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం కట్కనపల్లి గ్రామానికి చెందిన ఎం.డి.ఖాసిం గ్రామ శివారులో సర్వే నెంబర్ 1211/2 లోని 14 గుంటల భూమి ఆన్ లైన్ లో వేరే పెరు మీద ఉందని,అది తమ పేరు పై మళ్లీ రిజిస్టర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య వీ.ఎస్.బి బ్రిక్స్ నుండి దుమ్ము ధూళి బూడిద తమ వ్యవసాయ భూమిలోకి వచ్చి కూరగాయల తోటలో పంట నష్టం కలుగుతుందని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జూలపల్లి మండలం కుమ్మంకుంట గ్రామానికి చెందిన తమ్మనవేని మధుకర్ యాదవ్ తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆర్టిజన్ అన్మాడ్‌ల సమ్మె

మెట్ పల్లి ఏప్రిల్ 13( ప్రజా కలం ప్రతినిధి ) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ కార్యలయం ముందు సోమవారం ఆరవ రోజు సమ్మె కొనసాగుతుంది. మా సమస్యలకై టివి ఎఇ జెఎసి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఉద్యమంలోకి వెళ్లడం జరిగింది. ఉద్యమంలో భాగంగా మార్చి 26, 30వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డివిజన్ ఆఫీసుల ముందు ధర్నా చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కార్యాలయం ముందు వంట వార్పు ప్రోగ్రాం ఏప్రిల్ 2 తారీఖున చేయడం జరిగింది. మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిస్కంలో ఉన్న మా ఆర్టిజన్, అన్మన్ తో సహా వరంగల్ మహా ధర్నా ఏప్రిల్ 7 తారీఖున చేయడం జరిగింది. అప్పటికి మమ్ములను గుర్తించక చర్చలకు పిలవలేదు. దానితో మా సమస్యలు సమ్మెలో కైనా వెళ్లి



సాధించుకోవాలని ఉద్దేశంతో, ఏప్రిల్ 8 నుండి నీ రవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగింది. మా శ్రమను ఈ సంస్థకు ధారపోస్తున్నాము,తెలంగాణ ఉద్యమానికై, హైదరాబాద్ మింట్ కాంపౌండ్ లో స్మృతి దీక్ష తెల్ల బట్టలు వేసుకొని చేయడం జరిగింది. ఉద్యమ సమయంలో తెలంగాణ వచ్చిన తర్వాత, తొలి సంతకం మీదే ఉంటుందని మాట ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో మేము కీలకపాత్ర పోషించాము. సకల జనుల సమ్మెలో కూడా పాల్గొన్నాము. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా, 2014 నుండి, 2017 వరకు, ఉద్యమాలు చేయడం జరిగింది. అప్పుడు మమ్మల్ని సంస్థలో విలీనం చేసుకున్నారు. పూర్తిస్థాయిలో రెగ్యులేషన్స్ చేయలేదు అందుకోసమని ఈ సమ్మెలోకి రావడం జరిగింది.ప్రథమ డిమాండ్లు. ఒకే సంస్థలో ఒకే రూల్స్ ఉండాలి. ఎపి ఎస్ ఈ బి రూల్స్ వర్తింప చేయాలి. మిగిలిపోయిన 6500 అన్మాన్, బిల్ కలెక్టర్లు లను మాతో పాటు అన్ని హక్కులు వచ్చేలా చూడాలి . రేపటినుండి ఇంకా తీవ్రస్థాయిలో నిరసనలు తెలియజేయడం జరుగుతుంది. మా ఉద్యమాన్ని శాంతియుత పద్ధతిలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా కో చైర్మన్ కాశెట్టి రాంబాబు, డివిజన్ చైర్మన్ సామర్ల కోటేశ్వర్ ,కో చైర్మన్ పిట్టల మహేష్, డివిజన్ కో కన్వీనర్ పాలడుగు రాజేందర్, మీడియా ఇన్చార్జి నాగార్జున,విష్ణు,కార్మికులు మెండే రాజేందర్, అషు,శ్రీకాంత్, పరమేశ్వర్, రవి , శ్రీకాంత్, ధరణి, మౌనిక, శరణ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ విద్యార్థుల ప్రతిభ

**- ఇంటర్ ఫలితాల్లో పెద్దపూర్ మోడల్ స్కూల్ ప్రభంజనం**

జూలపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా,జూలపల్లి మండలం పెద్దపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాలను నమోదు చేశారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన వారైనప్పటికీ,సరైన శిక్షణ, పట్టుదలతో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా మార్కులు సాధించి తమ పాఠశాలకు,మండలానికి గర్వకారణంగా నిలిచారు.ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బైపీసి విభాగంలో పులిపాక స్నేహలత 943/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా,ఎంపీసీలో సంకరి అక్షిత 903/1000,సీఈసీ లో సురమళ్ళ శైలజ 662/1000 మార్కులు సాధించి సత్తా చాటారు.ప్రథమ సంవత్సరంలో కూడా విద్యార్థులు అత్యుత్తమ స్కోర్లు సాధించారు.ఎంపీసీ విభాగంలో కేతిరెడ్డి శ్రీహన్సి రెడ్డి 442/470,బైపీసీ లో కాల్వ స్వాతి 423/440, సీఈసీ విభాగంలో పుట్ట మధుప్రియ 466/500 మార్కులతో తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల అద్భుత విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ వి.సరిత హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల నిరంతర కృషికి,ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ తోడవడమే



ఈ విజయానికి ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు,వారి తల్లిదండ్రులకు మరియు బోధనా సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ,భవిష్యత్తులో కూడా ఇదే తరహా ఫలితాలను కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రతిభను చూసి స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజానేత దుద్దిళ్ల శ్రీపాద రావుకు ఘన నివాళి

**శ్రీపాద రావు ఆశయ సాధనే లక్ష్యం - ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



మంథని,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

శ్రీపాద రావు ఆశయ సాధనే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తామని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్,దివంగత నాయకుడు దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి వేడుకలు సోమవారం మంథని నియోజక వర్గవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రజాసేవలో ఆయన చూపిన బాటను స్మరిస్తూ నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో అభిమానులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు.వర్ధంతి వేడుకల్లో భాగంగా మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించి మాట్లాడుతూ శ్రీపాద రావు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత నాయకుడని కొనియాడారు.ఈ సందర్భంగా సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెమోంటోలను అందజేయడంతో పాటు,మున్సిపల్ కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి దుస్తులను పంపిణీ చేశారు.

అనంతరం మంథనిలోని శ్రీపాద కాలనీ వాసుల స్వచ్ఛంద కృషితో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీపాద రావు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ప్రభుత్వ విప్ విజయరమణ రావు కలిసి ఆవిష్కరించారు.విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు భావోద్వేగంగా నివాళు లర్పించారు. మంథనిలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం నాయకులు ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చేరుకుని,అక్కడ ఉన్న శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు,సూడా చైర్మన్, పెద్దపల్లి జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు,శ్రీపాద రావు అభిమానులు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు సైతం పాల్గొని ఆయన చేసిన అపారమైన ప్రజాసేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

## సబ్బితం 'ఉపాధి'లో నిధుల స్వాహా

**రూ. 7.14 లక్షల నిధుల దుర్వినియోగం - ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పై ప్రజావాణిలో ఫిర్యాదు**

పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని,సుమారు రూ. 7,14,106 ప్రజాధనం దుర్వినియోగమైందని సబ్బితం గ్రామానికి చెందిన శ్రీరాముల సాయి ప్రణయ్ అనే యువకుడు సోమవారం జిల్లా అధికారులకు నిర్వహించిన ఫిర్యాదు చేశారు.గత ఐదేళ్లుగా గ్రామంలో జరిగిన వివిధ ఉపాధి హామీ పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ఇండ్ల రమేష్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.గ్రామంలో నివాసం లేని కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేయడం,పనికి వెళ్లని వారి పేరుతో తప్పుడు మస్టర్లు వేయడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ముఖ్యంగా ఆర్థిక స్తోమత ఉండి,ఇతర పనుల్లో నిమగ్నమైన వారి పేర్లపై కూడా జాబ్ కార్డులు సృష్టించి,వారు కూలీ పనులకు రాకపోయినా హాజరు వేసి అక్రమ చెల్లింపులు జరిపారని ఆరోపించారు. అసలైన కూలీలు వారంలో రెండు మూడు రోజులు మాత్రమే పని చేసినప్పటికీ,వారం మొత్తం



పని చేసినట్లుగా తప్పుడు రికార్డులు సృష్టించి,ఆ అదనపు నిధుల నుండి సగం మొత్తాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ పరోక్షంగా కూలీల వద్ద నుండి వసూలు చేస్తున్నారని వివరించారు.ఈ అవినీతిపై పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా,పారదర్శకంగా విచారణ జరిపి,అక్రమాలకు బాధ్యుడైన ఫీల్డ్ అసిస్టెంట్ ఇండ్ల రమేష్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగమైన నిధులను ఆయన నుండే రికవరీ చేయాలని కోరారు.ఫిర్యాదు చేస్తున్న క్రమంలో తన వెంట ఆటో మల్లయ్య,కీర్తి హరీష్ లు ఉన్నట్లు శ్రీరాముల సాయి ప్రణయ్ పేర్కొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతకు బాటలు

**- నేడు పెద్దపల్లిలో వీ హబ్ కేంద్రం ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మహిళలు స్వయం శక్తితో ఎదిగి, పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం జిల్లాలో కీలక ముందడుగు వేసింది.ఇందులో భాగంగా పెద్దపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీ హబ్ మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏప్రిల్ 14న ఐటి,పరిశ్రమలు మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ శిక్షణ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆర్థిక వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు,సొంతంగా వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించుకునేందుకు అవసరమైన పూర్తిస్థాయి నైపుణ్యాలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి గిరాకీ లభించేలా నాణ్యతా ప్రమాణాలు,ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ మరియు బ్రాండింగ్‌పై నిపుణులచే ప్రత్యేక అవగాహన కల్పించబడుతుంది.కేవలం తయారీకే పరిమితం కాకుండా,ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించే మెలకువలను కూడా ఇక్కడ నేర్పిస్తారు.వీటితో పాటు గృహిణులు మరియు డిగ్రీ,బీటెక్ చదువుతున్న విద్యార్థినుల కోసం సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు.మహిళలు కేవలం వస్తువుల తయారీదారులుగా మాత్రమే కాకుండా,వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ ఆశయమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు,అధికారులు,మహిళా సంఘాల సభ్యులు మరియు విద్యార్థినులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన మెట్ పల్లి బార్ ప్రతినిధులు..



మెట్ పల్లి ఏప్రిల్ 13( ప్రజా కలం ప్రతినిధి) ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం హైకోర్టు జడ్జిలని కలసి వివిధ వినతి పత్రాలు అందించారు. జగిత్యాల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి యార రేణుక ని కలసి, ఆమెకి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటూ, అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు అయినా జువ్వాడి శ్రీదేవి, పుల్లా కార్తీక్, ఈ. వి. వేణుగోపాల్, రిజిస్ట్రార్ జనరల్ జి. గోవర్ధన్ రెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ టీ. రజనీకాంత్ రెడ్డి లను కలసి మెట్ పల్లి లో అదనపు న్యాయస్థానాల ఏర్పాటుకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఉపాధ్యక్షురాలు యం. సుమలత, జాయింట్ సెక్రటరీ యం. నర్సయ్య, హైకోర్టు న్యాయవాదులు కమటాల వేణు మాధవ్, అల్లూరి దివాకర్ రెడ్డి ఉన్నారు

## నిరుపేదల ఆర్థికాభివృద్ధే 'మోడల్ మండల సమాఖ్య' లక్ష్యం



తానూర్, ఏప్రిల్ 13(ప్రజా కలం):

మండలంలోని కోలూర్ గ్రామంలో సోమవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీయం సులోచన రెడ్డి మాట్లాడుతూ.. 'మోడల్ మండల సమాఖ్య' ద్వారా గ్రామంలోని అతి నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఆర్థిక చేయూతనిస్తామని తెలిపారు, తద్వారా ఆయా కుటుంబాల వార్షిక ఆదాయాన్ని పెంచి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆమె వివరించారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. మాధవరావు, ఉపసర్పంచ్ శీలాబాయి – సంజు, నాయకులు అల్తాఫ్, ఐకేపీ సీసీలు సరస్వతీ, పోశెట్టి, భోజన్న, వీఓఏ ముత్తన్న,గ్రామ అధ్యక్షురాలు బి. శోభా బాయి, బి. శేషాబాయి, వివిధ మహిళా సంఘాల లీడర్లు, బభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ప్రభుత్వం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రమాద బాధితులను ఆదుకుంటే రూ. 25 వేల ప్రోత్సాహకం - రహ వీర్ పథకంపై కలెక్టర్ అవగాహన**



పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను సద్వినియోగం చేసుకుంటే ప్రాణాలను రక్షించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరైవ్ –ఏలైవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ రఝా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులు, ఇతర రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు.గత సంవత్సరం జిల్లాలో సుమారు 30 మంది బాధితులకు ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామనే అపోహలు ప్రజల్లో ఉన్నాయని,అలాంటి భయాలు అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహ వీర్ పథకం క్రింద రూ.25 వేల ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు.ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట గోల్డెన్ అవర్‌గా ఉండి,ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు.ఈ పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయని తెలిపారు.రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్,అతివేగం,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు.అనంతరం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పిల్లలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను

# విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, ఏప్రిల్ 13(ప్రజా కలం న్యూస్ )

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో

# జాప్యం జరిగితే చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...

భూపాలపల్లి ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిధి : ప్రజావాణి ధరఖాస్తుల పరిష్కారంలో అధికారులు జాప్యం జరిగితే చర్యలు తప్పవని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్



శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 88 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం వరకు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సుదూర ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు ఇస్తున్నారని, పరిష్కారంలో జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

- శభాష్ నగర్ లో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్



మల్హర్, ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిధి : మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శభాష్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన కూలీలందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏపీవో హరీష్, సర్పంచ్ గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు, జాబ్ కార్డ్ ప్రాముఖ్యత, వేతనాల చెల్లింపు ప్రక్రియ గురించి క్షుణ్ణంగా వివరించారు. కూలీలు ప్రభుత్వం నిర్దేశించిన పని దినాలను పూర్తి చేసి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీ వేల్పుల రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, పంచాయతీ కార్యదర్శి, కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం

టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

మల్హర్, ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిధి... ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో




మల్హర్ రావు మండలం, ఎడ్లపల్లి మోడల్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో తోట అలేఖ్య (927), వేంనం శ్రీజ (961), యాదండ్ల అక్షిత (960), ఈగ శిరీష (960), యాదండ్ల శ్రీ విజ్ఞ (957) టాప్ మార్కులు సాధించగా.. ప్రథమ సంవత్సరంలో నరిగ కీర్తన (437), ఐలి శ్రీవిద్య (431), బాల్నే హరీష్ (427), చప్పిడి రవి త్రివేణి (392), అశ్రీత (392) టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూర్ణచందర్రావు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. గ్రామీణ విద్యార్థులు ఇలాంటి ఫలితాలు సాధించడం గర్వకారణమని సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా ప్రజలు

# జాగ్రత్తలు పాటించాలి

- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఏప్రిల్ 13(ప్రజా కలం న్యూస్ ) ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు.

అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా



పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.

అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందే వరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, ఏప్రిల్ 13(ప్రజా కలం న్యూస్ )

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైందని, సంరక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్, మండల విద్యాశాఖ అధికారికి రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన బి. స్వప్న తనకు మతి స్థిమితం సరిగ్గా ఉండదని, సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎం.దేవేంద్రరావు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ద్వారా రాపల్లిలో క్రయం పొందిన వ్యవసాయ భూమిని నకిలీ సాధా బైనామా ద్వారా మంజుల సునీల్ పేరున మార్పిడి చేసి పట్టా పాస్ పుస్తకము మంజూరు చేశారని, దానిని రద్దుచేసి తన పేరు మీద పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొణిజెర్ల మండలం గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ వాసులు పెద్దమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేస్తున్నారని దానిని సర్వే చేయించి భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ వెంటనే ఆర్డిఓ ద్వారా విచారణ చేయించి వారం రోజులలో రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమ ంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జీరో మాతృ శిశు మరణాలు లక్ష్యంగా

# ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ప్రసవం సురక్షితం అనే సందేశం ప్రజలకు చేరాలి
- హై రిస్క్ గర్భిణీల గుర్తింపు, ప్రత్యేక పర్యవేక్షణ కీలకం
- పాఠశాలల్లో పోక్సో అవగాహన, పిల్లల భద్రతపై ప్రత్యేక చర్యలు
- మాతృ శిశు మరణాలు తగ్గింపు, సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 13(ప్రజా కలం న్యూస్ )

జిల్లాలో జీరో మాతృ, శిశు మరణాలు లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో మాతృ, శిశు మరణాలు తగ్గింపు, సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రతి ప్రసవం సురక్షితంలిగా జరుగుతుందనే సందేశం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో జీరో మాతృ, శిశు మరణాల లక్ష్య సాధనకు అన్ని విభాగాలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అన్నారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో హై రిస్క్ గర్భిణీలను తప్పనిసరిగా గుర్తించాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనాల ప్రకారం 12 నుండి 15 శాతం గర్భిణీలు హై రిస్క్ కేటగిరీలో ఉంటారని తెలిపారు. ఏ పీహెచ్‌సీ హై రిస్క్ కేసులు లేవని నివేదిస్తే గుర్తింపు ప్రక్రియలో లోపాలు ఉన్నట్లేనని, అలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హై రిస్క్ గర్భిణీలను ఒక్క వారం లోపు పూర్తి స్థాయిలో గుర్తించి, వారి కోసం బర్త్ ప్లానింగ్ సిద్ధం చేయాలని సూచించారు. ఆరోగ్య శాఖలో అందుబాటులో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి పీహెచ్‌సీకి అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ వారం నిర్వహించి, సున్నిత వర్గాల పిల్లల పూర్తి స్థాయి డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలు, అనాథలు, బాల కార్మికులు, సదరం కేటగిరీ పిల్లల వివరాలు సమగ్రంగా సేకరించి, అన్ని శాఖలతో సమన్వయం చేసి వారికి ప్రభుత్వ



పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో పోక్సో చట్టం అమలు బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించి, బాలలపై దుర్వినియోగాన్ని గుర్తించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు.పాఠశాలల్లో పిల్లల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఐసిడిఎస్, విద్యా శాఖలు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన చికిత్స అందించాలనీ, అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించాలన్నారు. ఆర్‌బీఎస్‌కే బృందాలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. మాతృ, శిశు మరణాల ప్రతి ఘటనను విశ్లేషించి కారణాలను గుర్తించి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది చురుకుగా పని చేసి గర్భిణీల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డి.డబ్ల్యు.ఓ. వేల్పుల విజేత, డిసిపిఓ విష్ణు వందన, విద్యా శాఖ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

- అంతటా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్, ఏప్రిల్ 13(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని నియోజకవర్గం లో రైతాంగానికి సరిపడ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు, సోమవారం భైంసా పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యాడ్ లో మక్క కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఆనందరావు పటేల్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము , మాజీ మున్సిపల్ చైర్మన్ బాజనోల్ల గంగాధర్,మాజీ జేడ్పీటీసీ సొల్లి రమేష్ ,కౌన్సిలర్ చర్ల సుభాష్, చింత పండు



మహేష్, ప్రారంభించడం జరిగింది, రైతుల పంటను పూర్తి స్థాయి లో ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ముధోల్ తాలూకా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేయడం జరిగింది, కొన్ని చోట్ల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరమైన చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు,ఈ పాటికి సమస్య ను అధికారులకు, సంబంధిత మంత్రి కి తెలియజేయడం జరిగిందన్నారు.

## ప్రతిజ్ఞ చేయడమే కాదు ఆచరణలో చూపాలి

- తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచన




తల్లాడ, ఏప్రిల్ 13 (మనం న్యూస్): రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా ప్రతిజ్ఞ చేయడమే కాకుండా ఆచరణలో చేసి చూపించాలని తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచించారు. సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ఉత్సవాలపై యువకులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై డ్రైవింగ్ చేసేటప్పుడు కుటుంబం గురించి ఆలోచించాలని సూచించారు. డ్రైవింగ్ విషయంలో చిన్న పొరపాటు చేసిన పెను ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ రాజు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, ఈఓ కృష్ణారావు, హెడ్ కానిస్టేబుల్ కేశవరావు, ఆర్ఐ కాజా మోహినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం




ఖమ్మం, ఏప్రిల్ 13 (ప్రజా కలం న్యూస్): ఖమ్మం జిల్లా నూతన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గుర్రాలపాడు అంగన్వాడి కేంద్రం నందు ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. హైదరాబాదు యశోద హాస్పిటల్ వైద్య బృందం, వాసన్ ఐ కేర్ ఖమ్మం వైద్య బృందం పాల్గొని ఈ మెగా శిబిరానికి వివిధ కారణాలతో వచ్చిన పేషెంట్లకు ఉచితంగా హెల్త్ చెకప్ లు సుమారు ఒక టెస్ట్ వచ్చి 2000 రూపాయలు నుండి 3000 రూపాయలకు అయ్యే ఖర్చు కూడా ఉచితంగా యూనియన్ వాళ్ళు చేయించినారు. రావూరి జాన్ బాబు మేనేజర్ ఆధ్వర్యంలో హైదరాబాదు మలకపేట యశోద హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్స్ అఖిల్, నిలోఫర్, సాయి దుర్గ, డాక్టర్ ఉమాదేవి కార్డియాలజిస్ట్ టెక్నీషియన్ వారి సిబ్బంది, పితాని వెంకటేష్ మేనేజర్ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఖమ్మం వైద్య బృందం డాక్టర్ విద్య, రామకృష్ణ (ఏఆర్) పాల్గొన్నారు. ఈ శిబిరానికి వచ్చిన వైద్య బృందానికి మరియు హెల్త్ చెకప్ కోసం వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేసినది అదాలత్ నరేందర్, వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసిన షేక్ పాషా, అరటి పండ్లు ఏర్పాటుచేసిన ఆకుల సైదులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైనందుకు వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు యూనియన్ నాయకులు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్, పాలకవర్గ సభ్యులు గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ర, వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, యూనియన్ ప్రెసిడెంట్ నునావత్ కిషన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ పాషా, కత్రం గిరి, బి భద్రం, సెక్రటరీ షేక్ జానీ, ట్రెజరరి 2 ముదిశెట్టి రామ్మూర్తి, జాయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు, ఈసీ మెంబర్ గట్ల అంజి, దుర్గారావు దిలీప్, వీరబాబు, రఘు, గోపి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి కాంగ్రెస్ వీడడం ఎంతవరకు సమంజసం

కరీంనగర్ : మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంపై ఎంపీ మల్లురవి కీలక వ్యాఖ్యలు చేశారు.రాజ్యసభ అవకాశం దొరకలేదని జీవన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయారన్నారు. బిఆర్ఎస్ వలలో జీవన్ రెడ్డి చిక్కుకున్నారని.. బీఆర్ఎస్ లోకి వెళ్లిన పొన్నాల లక్ష్మయ్య ఇప్పుడు ఎక్కడున్నారో కూడా తెలియదు, జీవన్ రెడ్డి అలాంటి పరిస్థితి రావొద్దు అని కోరుకుంటున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమం చేసిన ఈటెల రాజేందర్, రాజయ్య లాంటి వారిని బయటికి పంపించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీలో నాలుగు దశాబ్దాల పాటు ప్రముఖ పాత్ర పోషించి,14 సార్లు పార్టీ సభ్యత్వంపై జీవన్ రెడ్డి పోటీ చేశారని మల్లురవి అన్నారు. జీవన్ రెడ్డిని ఇలా చూడడం బాధాకరంగా ఉందన్నారు. కేసీఆర్ ఎంపీగా పోటీ చేస్తే వారిపైనే జీవన్ రెడ్డి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారని.. దొరల గడీలకు వ్యతిరేకంగా జీవన్ రెడ్డి తండ్రి, జీవన్ రెడ్డి పోరాటం చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ అక్కడికే వెళ్లారని.. కరీంనగర్ ప్రజలకు,రైతులకు జీవన్ రెడ్డి ఏం చెప్పాలని అనుకుంటున్నారో తెలియట్లేదన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ఏప్రిల్ 13 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతంగా నిర్వహించి నందుకు అధికారులను అభినందించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినందుకు సంబంధిత అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలంతా ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ప్రజలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండలం ధని గ్రామంలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, అరైవ్ లైవ్ కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు.

వీరికి గ్రామస్థులు పూల మొక్కలు అందించి, స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, అరైవ్ లైవ్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చు అని అన్నారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, గ్రామ రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కమిటీ ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించేలా చొరవ చూపాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పకడ్బందీగా పాటించడం వల్లనే వాహనదారులు తిరిగి ఇండ్లకు సురక్షితంగా చేరుకోగలుగుతారని వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇప్పటికే పారిశుధ్య పనులు పూర్తిచేసుకుని, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించుకున్నామని అన్నారు.

గ్రామంలో బ్రిడ్జి సమస్య ఉందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టిని తీసుకురాగా, స్పందించిన కలెక్టర్, బ్రిడ్జి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రజలంతా రోడ్డు భద్రత నియమాలు బాధ్యతగా పాటించాలని అన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నిర్మూలించగలుగుతామని చెప్పారు. జిల్లాలో ఇటీవలి రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు ఎంతో నష్టం కలిగిందని అన్నారు. గ్రామంలో ఏర్పాటు అయిన గ్రామ రోడ్డు భద్రత కమిటీల ద్వారా, గ్రామస్థులు తప్పనిసరి రోడ్డు భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెల్మెట్ లేనిదే ద్విచక్ర వాహనాలు నడపరాదని, లైసెన్స్ సహా, వాహనాలకు అన్ని పత్రాలు ఉంచుకోవాలన్నారు. సీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు అదుపు చేసే సామర్థ్యం ఉండదని, ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, ఎంవిఐ మహేందర్, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మికాంత రావు, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, సర్పంచ్ పోతన్న ఉప సర్పంచ్ నారాయణ, ఇతర అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజాసేవకు నిలువుటద్దం శ్రీపాదరావు

## - మల్హర్ లో ఘనంగా శ్రీపాద వర్ధంతి వేడుకలు



మల్హర్, ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిధి... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు నిస్వార్థ ప్రజాసేవకు నిలువుటద్దమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. సోమవారం మల్హర్ మండలం కొయ్యూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీపాదరావు 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు మాట్లాడుతూ.. శ్రీపాదరావు ఆశయ సాధన కోసం ఆయన కుమారులైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు అనుక్షణం ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ, శ్రీపాదరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్య, సర్పంచులు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ , కొండ రాజమ్మ, బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, బండి స్వామి, జోత్స్న సరీన్ రావు, మేకల రాజయ్య, సంపత్, ఉప సర్పంచులు బొబ్బిలి రాజు, తాళ్ల రవీందర్, బడితల కుమారస్వామి, లకావత్ సవేందర్, కట్కం స్వప్న నరేష్, నాయకులు మండల రాహుల్, బొమ్మ మల్లరెడ్డి, కట్కం శ్రీనివాస్, తెప్పల రజిత, మమత తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అశ్రమ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి

కొమురంభీం ఆసిఫాబాద్ : జైనూరు మండలంలోని ఆశ్రమ పాఠశాలలో, నార్నూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన దుర్వా అన్వేష్(10) అనే నాలుగవ తరగతి విద్యార్థి అనుమాస్పద మృతి చెందాడు. టీచర్ల నిర్లక్ష్యం వల్లే తమ కొడుకు చనిపోయాడని, ఘటన సమయంలో సిబ్బంది అందుబాటులో లేరని ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. పిల్లల మధ్య ఘర్షణ జరిగిందా లేక భవనం పైనుండి పడిపోయాడా అనే కోణంలో పోలీసులదర్యాప్తు చేస్తున్నారు.

# నందికొట్కూరు టీడీపీలో అంతర్గత విభేదాలు

నందికొట్కూరు : నందికొట్కూరు టీడీపీ వర్గ విభేదాలు బయటపడ్డాయి. ఎమ్మెల్యే సమక్షంలోనే మాజీ కౌన్సిలర్లు నడిరోడ్డుపై ఒకరినొకరు దూషించుకున్నారు. నా వార్డులో జరిగే కార్యక్రమాలకు నాకు చెప్పడం లేదని ఎమ్మెల్యే జయసూర్యను మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ అడిగారు.నీకు ఏందిరా చెప్పేది.. అంటూ మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్‌పై మరో మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే జయసూర్య సమక్షంలో నువ్వేనీత అంటే నువ్వేనీత అంటూ ఒకరిని ఒకరు దూషించుకున్నారు. ఎవరి ఏమి చెప్పలేక ఎమ్మెల్యే జయసూర్య అక్కడి నుండి వెళ్లిపోయారు.

# వైద్యం వికటించి మహిళ మృతి

వికారాబాద్ : జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు లత అనే మహిళ, వికారాబాద్ పట్టణంలోని బెన్నెట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, లతను సోమవారం రోజు ఆసుపత్రికి తీసుకువచ్చి గర్భసంచి సంబంధిత సమస్యలతో శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం పేషెంట్ పరిస్థితి బాగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. అయితే, ఈరోజు ఉదయం నుంచి లత ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కొద్దిసేపటికే ఆమె మృతి చెందడం కలకలం రేపింది. ఇక మరోవైపు, కుటుంబ సభ్యులు చెబుతున్న ప్రకారం?లతకు మద్యం (కల్లు) తాగే అలవాటు ఉందని చెప్పగా, వైద్యులు "పేషెంట్కు కల్లు తాగేది ఉండే తాగలేకపోవడం వల్లే పరిస్థితి విషమించింది" అనే వింత సమాధానం ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు మరింత వివాదానికి దారి తీసాయి. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు. మాకు న్యాయం చేయాలని కుటుంబీకులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# టీటీడీ నుంచి దర్శన్ ను తొలగించాలి

తిరుపతి : క్రైస్తవ మతాన్ని ఆచరించే కుటుంబ సభ్యులు పాలకమండలిలో ఉండటం చాలా బాధాకరం. చర్చిలో ఉన్న ఫోటోలు బోర్డు మెంబెర్ ఆర్ఎన్ దర్శన్ భార్య సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మోకాళ్ల ప్రార్థన కేవలం క్రైస్తవ మతస్తులు మాత్రమే చేస్తారు. టీటీడీ పాలకమండలి సభ్యుడిపై చైర్మన్ బిఆర్ నాయుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్ నిలదీసారు.టీటీడీ పాలకమండలి సభ్యుడు భక్తులకు ఆదర్శంగా ఉండాలి. ఖ్యాతిని దిగజార్చేలా కాదు. సీఎం ఎందుకు ఇలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. బోర్డు సభ్యుడు దర్శన్ తిరుపతిలో దుకాణం తెరిచి టికెట్లు అమ్ముకుంటున్నాడు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే దర్శన్‌ను వెంటనే తొలగించాలి.కర్ణాటక వీఎచ్పీ, హిందూ సంఘాలకు దర్శన్ అనే వ్యక్తి ఎవరికి తెలియదు. క్రైస్తవ మతాన్ని వాళ్ల కుటుంబ సభ్యులు ఆచరించడమే టీటీడీ పాలకమండలి సభ్యుడికిఅర్హత అని అన్నారు.

# విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి

సి. బెలగల్ : విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చింతమాను పల్లె గ్రామానికి చెందిన చాకలి గోపాల్ 37సం, రోజువారి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రోజువారి పనుల నిమిత్తం శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో గ్రామ శివారులోని పొలం లో మొక్కజొన్న మేత ను ట్రాక్టర్లో లోడింగ్ చేసుకొని తమ గ్రామానికి తిరిగి వస్తుండగా పొలాలలోని విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్ కు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు.

# మంగల్ హాట్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

హైదరాబాద్ : గోల్కొండ జోన్ లోని మంగళ్ హాట్ లో పోలీపులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. 200మంది పోలీసులతో ఉదయం 5గంటలనుండి నిర్వహించిన కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. డ్రగ్స్ ,గంజాయి ,మరక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ మంగలహాట్ లోని అప్పర్ ధూల్ పేట్, టక్కర్ వాడి, లాల్ భవన్, జింగుర్ బస్తి తదితర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో పది బోమెస్టిక్ సిలిండర్లు, కమార్షియల్ సిలిండర్లు 7, చిన్న సిలిండర్లు 79, బెల్టు షాపులలో 41లిటర్స్ బీర్లు,విస్కీ 8లీటర్లు,3ఆటలో 15, చిన్న సిలిండర్లు, ఎలాంటి ధ్రువీకరణ పత్రాల, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు 28 సీజ్ చేసారు.

# సోషల్ మీడియా అస్త్రసన్యాసం

విజయవాడ : జనసేన సోషల్ మీడియా బలహీనమైంది. ఒకరకంగా జనసైనికులు అస్త్ర సన్యాసం చేసినట్లు కనిపిస్తున్నారు. 2014 నుంచి 2024 తర్వాత కూడా ఎంతో యాక్టివ్ గా ఉండే జనసైనికులు సోషల్ మీడియాలో ఇప్పుడు యాక్టివ్ గా కనిపించడం లేదు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై చేసే విమర్శలకు కూడా వారి నుంచి స్పందన లేదు. ఇది ప్రమాదకరమని జనసేన పార్టీ నాయకత్వం గుర్తించాలి. ఈ ఏడాదిన్నర కాలంలో తమను విస్మరించారన్న కారణంతోనే వారు సోషల్ మీడియాలో యాక్టివ్ గా లేకపోవడానికి ప్రధాన కారణమని పార్టీ నేతలే స్వయంగా అంగీకరిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం ఎక్కువ మంది జనసైనికుల్లో ఉంది. తాము అనవసరంగా పవన్ కల్యాణ్ కు సపోర్టుగా పోస్టులు పెట్టి ప్రత్యర్థులు కావడం ఎందుకన్న ఆలోచనలో ఉన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదు. పవన్ కల్యాణ్ పైన కానీ, ఆయన కుటుంబ సభ్యులపై ఎవరు విమర్శలు చేసినా వదలకుండా వెంటపడే వారు. పవన్ కల్యాణ్ ఒక పిలుపునిస్తే వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు చేసేవారు. రోడ్లమీద గుంతల విషయంలోనూ గత ప్రభుత్వంలో జనసైనికులు సోషల్ మీడియాను షేక్ చేయగలిగారు.

# టూరిస్ట్ స్పాట్ గా కర్రెగుట్ట



వరంగల్ : ములుగు జిల్లాలోని కర్రెగుట్టలు అంటే.. మావోయిస్టులకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేది. కీలక నేతలు ఇక్కడ తలదాచుకునేవారు. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం బలగాల చేతుల్లోకి వచ్చేసింది. ప్రభుత్వం కూడా దీనిని ఎకో టూరిజం హబ్‌గా మార్చాలని భావిస్తోంది. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. మావోయిస్టుల ఉనికి తెలంగాణలో లేదన్నారు.అపారమైన అటవీ సంపదతో, సుందరమైన సహజ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన కర్రెగుట్టల ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పర్యటించే పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పామునూరు ప్రత్యేక పోలీస్ అవుట్‌పోస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది. పామునూరు ఆపరేటింగ్ బేస్ సమీపంలో ఇంటర్ ఏజెన్సీ కో-ఆర్డినేషన్ సెంటర్, పోలీస్ ఔట్ పోస్ట్ నిర్మాణానికి పోలీసు అధికారులతో కలిసి డీజీపీ శంకుస్థాపన చేశారు. మురుమూరు నుంచి పామునూరుకు, అక్కడి నుంచి తడపల అనే ప్రాంతానికి 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతోంది.కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఇప్పుడు లేదని డీజీపీ పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ఆదివాసీ సమాజానికి అండగా నిలుస్తూ, వారి సామాజిక, ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తాయని తెలిపారు.కర్రెగుట్టలు ప్రాంతం వంటి కొండ ప్రాంతాలలో వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి, అలాగే ఆ ప్రాంతం మావోయిస్టు కార్యకలాపాల రహితంగా ఉండేలా చూసుకోవడానికి రాష్ట్ర పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అత్యవసరం అని డీజీపీ శివధర్ రెడ్డి నొక్కి చెప్పారు.అంతేకాదు పామునూరు గుట్టల మీద నివసిస్తున్న ఏడు ఆదివాసీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులతోపాటుగా రవాణా కోసం ఆటోలను, బైకులను కూడా పోలీస్ శాఖ పంపిణీ చేసింది. ఇక వారికి పట్టణాలకు, గ్రామానికి మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది.ఇక మెత్తానికి తెలంగాణలో నక్సలిజం లేదని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. కర్రెగుట్టలు ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కూడా ఆలోచనలు చేస్తోంది. ఏదైనా ఏజెన్సీకి టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని బాధ్యతలు అప్పగించే అవకాశంఉంది. నైట్ స్టేలు, హోటళ్లులాంటివి కూడా రావొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి తరహాలో టూరిజం స్పాట్‌గా చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మే 11 నుంచి జనాభా గణన

హైదరాబాద్ : తెలంగాణలో 2027 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. మే 11వ తేదీ నుంచి ఈ ప్రక్రియ షురూ కానుంది. జూన్ 9, 2026 వరకు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనుంది. ఈ తరహా డిజిటల్ లెక్కింపు విధానం-దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2011 వరకు మాన్యువల్(కాగితాలపై) విధానం ద్వారా జనాభా లెక్కింపు కొనసాగింది. అయితే ఈసారి అందుకు భిన్నంగా 2027 జనాభా లెక్కలను డిజిటల్ విధానంలో నిర్వహిస్తామని తెలంగాణ జనాభా లెక్కల కార్యకలాపాల డైరెక్టర్ భారతి హోలికేరి గురువారం తెలిపారు.మొదటి దశ ప్రక్రియ మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని ఆమె ప్రకటించారు. రెండవ దశ ఫిబ్రవరి 2027 లో జరుగుతుందని తెలిపారు. తెలంగాణల జరిగే ఈ జనాభా లెక్కింపులో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సహా 88,000 మంది సిబ్బంది పాల్గొంటారని ప్రకటించారు. సుమారు 93,000 నుంచి 94,000 మంది ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారని వివరించారు."మునుపటి జనాభా గణనలతో పోలిస్తే ఇది చాలా ప్రత్యేకతను కలిగి ఉంది. మొదటిసారిగా డిజిటల్ మోడ్ లో లెక్కించబోతున్నాము. 2011 జనాభా లెక్కల వరకు గణనలు కాగితం ఆధారితంగా ఉండేవి. సెన్సస్ మేనేజ్ మెంట్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎంఎస్), సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్, హెచ్ ఎల్ వో యాప్ వంటి వివిధ డిజిటల్ సాధనాలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి ఇంటి నుంచి డేటాను సంగ్రహించడానికి ఎన్యూమరేటర్లు ఉంటారు" అని భారతి హోలికేరి తెలిపారు.డిజిటల్ విధానంలో సేకరించబోయే డేటా అత్యంత సురక్షింతగా ఉండనుంది. డేటా అప్లోడ్ అయిన వెంటనే?. అది ఎన్యూమరేటర్ల పరికరాల నుంచి సెంట్రల్ సర్వర్లలోకి వెళ్లిపోతుంది. ఎలాంటి అనుమానాలకు అవకాశం ఉండదని భారతి హోలికేరి స్పష్టం చేశారు.జనాభా గణనలో భాగంగా నిర్వహించబోయే కులగణనపై కూడా భారతి హోలికేరీ స్పందించారు. మొదటి దశలో ఇంటి పెద్ద (ఎస్సీ, ఎస్టీ, ఇతరులు) పేరు, కులం సేకరిస్తామన్నారు. రెండవ దశలో ఇతర సభ్యుల కుల వివరాలను సేకరిస్తామని తెలిపారు.జనాభా లెక్కల సమయంలో అడగాల్సిన ప్రశ్నల సంఖ్యపై ఆమె మాట్లాడుతూ మొదటి దశ షెడ్యూల్ ను కేంద్రం ఇప్పటికే నోటిఫై చేసిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉన్న 33 ప్రశ్నలు అడుగుతామని ఆమె చెప్పారు.ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు తెలంగాణ ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. పోర్టల్ చాలా యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ టూల్. ఇంటి సందర్శన సమయంలో పోర్టల్ లో పూర్తి చేసిన డేటాను ఎన్యూమరేటర్ లు ధృ?వీకరిస్తారు. పౌరుల కోసం హెల్ప్ లైన్ అందుబాటులోకి వస్తుంది.మొదటి దశ జనాభా గణన 2026 మే 11న ప్రారంభమై జూన్ 9 వరకు కొనసాగుతుంది. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది.ప్రజలు తమకు తాముగా నిర్ణీత పోర్టల్‌లో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడాన్ని సెల్ఫ్ ఎన్యూమరేషన్ అంటారు. ఇది ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు అందుబాటులో ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మొత్తం 33 రకాల ప్రశ్నలను ఎన్యూమరేటర్లు అడుగుతారు. ఇవి దేశవ్యాప్తంగా అందరికీ ఒకేలా ఉంటాయి.అవును. మొదటి దశలో ఇంటి పెద్ద కుల వివరాలను, రెండో దశలో కుటుంబ సభ్యులందరి కుల వివరాలను సేకరిస్తారు.

# అర్హులైన నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం

## - ప్రజావాణి వినతి పత్రం పై కలెక్టర్ సానుకూల స్పందన



మల్హర్. ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిధి... భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని టిఎస్ జెన్కో ఓసిపికి 500 మిట్లర్ల డేంజర్ జోన్ లో ఉన్న అర్హులైన స్థానిక గృహాల నిర్వాసితులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టమైన హామీ ఇచ్చినట్లు నిర్వాసితులు తెలిపారు. ఇటీవల రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే జాబితాలో లేక పోవడంతో తమ పేర్లు, ఇంటి నంబర్లను సర్వేలో నమోదు చేయాలని కోరుతూ తాడిచర్ల గ్రామానికి చెందిన 44 మంది బాధితులు సోమవారం భూపాలపల్లిలో కలెక్టర్‌ను కలిసి విన్నవించారు.బాధితుల వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. డేంజర్ జోన్ పరిధిలో ఉన్న స్థానిక వ్యక్తులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రక్రియలో భాగంగా త్వరలోనే గ్రామసభను నిర్వహించి, ప్రతి ఒక్కరి పేరును బహిరంగంగా చదివి వినిపిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారించి, పారదర్శకతతో సర్వే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**హర్షం వ్యక్తం చేసిన నిర్వాసితులు**...తమ సమస్యను ఓపికగా విన్న కలెక్టర్, సానుకూల నిర్ణయం తీసుకోవడంపై బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఇళ్ల పేర్లు రాక, సర్వేలో తమకు అన్యాయం జరుగుతుందేమోనని ఆందోళనలో ఉన్న తమలో కలెక్టర్ మాటలు ధైర్యాన్ని నింపాయని వారు తెలిపారు. తమ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కు ప్రమాదం

సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై.. ముందు వెళ్తున్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. హైదరాబాద్ నుండి ఏలూరు వెళ్తున్న ఇంటర్ సిటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉండగా..అందులో 16మంది గాయపడినట్లు సమాచారం. వారిని స్థానికులు స్థానిక కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడం వల్లనే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు.

## బాలిక హత్యకు పాల్పడ్డ నిందితుడు

# వెంకటేష్ పై పోలీసుల కాల్పులు

కడప : ఖాజీపేట లోని అగ్రహారం కిందిన కీర్తన అనే విద్యార్థిని గొంతు కోసిన వెంకటేష్ ను పోలీసులు వేరే ప్రదేశంకు తీసుకెళ్తుండగా.. పోలీసులపై వెంకటేష్ దాడికి పాల్పడిన నేపథ్యంలో మైదుకూరు బద్వేల్ ప్రధాన రహదారిలోని బసాపురం చెక్ పోస్ట్ వద్ద నిందితుడు వెంకటేష్ పై పోలీసులు కాల్పులు జరిపినట్లు సమాచారం.. ఈ ఘటనలో పోలీసులకు కొందరికి గాయాలైన నేపథ్యంలో మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్నారు..ఈ ఘటనపై పూర్తి సమాచారం పోలీసుల వర్గాల నుండి వెల్లడి కావాల్సి ఉంది.నిందితుడు రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు.

# హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్టు

వికారాబాద్ : వికారాబాద్ జిల్లా దోమ మండలం బడేంపల్లిలో జరిగిన కావలి లాలయ్య హత్య కేసులో పోలీసులు 5 మంది నిందితులను రిమాండుకు తరలించారు. అక్రమ సంబంధం కారణంగానే ఈ దారుణ హత్య జరిగినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాసులు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన నీరటి భాస్కర్, అంజిలయ్య, శ్రీనివాస్, నరేష్ మరియు పద్మమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ...మృతుడు కావలి లాలయ్యకు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళతో అక్రమ సంబంధం ఉందని... దీనిపై సదరు మహిళా కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ లాలయ్య వినకపోవడంతో కక్ష పెంచుకున్నారని డీఎస్పీ తెలిపారు. గురువారం మధ్యాహ్నం లాలయ్య మహిళతో కలిసి బడేంపల్లి శివారులోని దండెమ్ చెరువు కాలువ వద్ద ఉండగా చూసిన నిందితులు... ఒక్కసారిగా వారిపై విరుచుకుపడి కర్రలు, రాళ్లతో లాలయ్యను విచక్షణా రహితంగా కొట్టి చంపేశారని స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టేందుకు ప్రయత్నించగా.. లాలయ్య కుమారులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి హత్యకు వాడిన మూడు కట్టెలను స్వాధీనం చేసుకున్నామని..నిందితులను రిమాండ్కు తరలించామన్నారు.ఘటనకు కారణమైన అసలు సూత్రధారి సుజాత సంఘటన జరిగినప్పటికీ నుండి ఇప్పటివరకు కనిపించడం లేదు. సుజాత ఆచూకీ కోసం వెదుకుతున్నామని డీఎస్పీ తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలను వాహనదారులు తప్పకుండా పాటించాలి : ఎస్ఐ మోతిరామ్





రుద్రంగి, ఏప్రిల్ 13, (ప్రజాకలం ప్రతినిధి) :రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమా నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్సై మోతిరామ్ తెలిపారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామపంచాయతీ ఆవరణలో వాహనదారులకు రోడ్డు భద్రతపై ఎస్ఐ మోతీరాం అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సురక్షితంగా గమ్యానికి చేరండి అనే నినాదంతో రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వాహనదారులకు వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాని, మద్యం సేవించి వాహనాలు నడపితే అనర్థాలను దారి తీస్తుందని సూచించారు. ఒక వేల రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే వ్యక్తులను రాహువిర్ గా గుర్తించి రూ. 25 వేలనగదు బహుమతిని అందజేస్తామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రత ప్రణాళిక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 112 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చెర్మెన్చెలుకలతిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య మరియు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, వాహనదారులు పాల్గొన్నారు.

## బుగ్గారం గ్రామంలో ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సు



ఎండపల్లి, బుగ్గారం ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండల కేంద్రం లో సోమవారం రోజున అరైవ్ అలైవ్ కార్యక్రమం నేపథ్యం లో గ్రామ సభ నిర్వహించబడింది ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ సిబ్బంది, ఏఈ, ఎంఈఓ, హెచ్ఎం, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పారామెడికల్ సిబ్బంది, యువత పాల్గొన్నారు గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత, సామాజిక బాధ్యత పై అవగాహన కల్పించడం తో పాటు అందరూ కలిసి రోడ్డు భద్రత పై అందరూ ప్రమాణం (ప్రతిజ్ఞ) చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ రోడ్డు పై ప్యాచ్ వర్క్ చేయడం తో పాటు రోడ్డు పక్కన ఉన్న పొదలను తొలగించి ప్రయాణ భద్రత ను మెరుగుపరచడం జరిగిందని బుగ్గారం ఎస్సై జి మహేష్ తెలిపారు.

## ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు డాక్టర్ రఘు పరామర్శ...



మెట్‌పల్లి ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి ) కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల నిత్య సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు సంతాపం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, సోమవారం డాక్టర్ రఘు, నల్ల వెంకట్ లు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రతపై ఇబ్రహీంపట్నంలో అవగాహన

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి)
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అనంతరం పోలీసులు యువతతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, ఏపిఎం అల్లేశంకర్, విడీసీ సభ్యులు, గ్రామ యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




# ఇస్రో యువిక-2026 యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం కోసం ఎంపికైన విద్యార్థి

**- జాతీయ స్థాయిలో ఇస్రో పరి శోధన సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీలో ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి**

**- మే 10వ తేదీన ఇస్రో టూర్ కాల్ లెటర్ అందుకున్న చిలివేరి శ్రీ నిత్య**

**- విద్యార్థి శ్రీ నిత్యను శాలువాతో సన్మానించి అభినందించిన జిల్లా విద్యాధికారి కిలావత్ రాము నాయక్**



ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం తెలంగాణ మోడల్ స్కూల్ కుమ్మరిపల్లి లో 9వ తరగతి చదువుతున్న చిలివేరి శ్రీ నిత్య మొదటినుంచి సైన్స్ విషయాల పైన ఎక్కువగా ఆసక్తి చూపుతూ ఉండేది దానికి గాను ఆ పాఠశాల టీచర్లు తన ను ప్రోత్సహించి యువికా ప్రోగ్రాం కి సెలెక్ట్ కావడానికి ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రిపేర్ చేయించడం జరిగింది. 2026 ఇస్రో యువిక ఫలితాలలో తను పడ్డ కష్టానికి ప్రతిఫలం వచ్చిందని మా టీచర్లు అన్ని విషయాల లో జాగ్రత్త తీసుకొని నన్ను ప్రోత్సహించారని శ్రీ నిత్య తెలిపారు జాతీయ స్థాయిలో ఇస్రో పరిశోధన సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీలో పాల్గొని యువిక కార్యక్రమానికి ఎంపికైన కారణంగా పాఠశాల ప్రిన్సిపల్ జి కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు శ్రీ నిత్య ను అభినందించారు మొత్తం జాతీయ స్థాయిలో 456 మంది విద్యార్థుల ను ఎంపిక చేసిన యువిక సెలెక్ట్ లిస్ట్ లో 15 మంది మాత్రమే తెలంగాణ నుంచి సెలెక్ట్ అయ్యా రని అందులో కుమ్మరిపల్లి విద్యార్థి ఉండటం గర్వకారణమని ప్రిన్సిపల్ తెలిపారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరా బాద్ కి సెలెక్ట్ అయినట్టుగా ఇస్రో నుంచి సమాచారం అందడం చాలా సంతోషంగా ఉందని మే 10 తేదీ న ఇస్రో టూర్ ఉంటుందని కాల్ లెటర్ అందుకున్న శ్రీనిత్య పాఠశాల సిబ్బంది చాలా ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీ నిత్య ను శాలువాతో సన్మానించి అభినందించిన జిల్లా విద్యాధికారి కిలావత్ రాము నాయక్, అధికారులు, ఉపాధ్యాయులు, మునిందర్, గ్రామస్తులు, పాఠశాల ప్రిన్సిపల్ జి కృష్ణ ప్రసాద్ అభినందించారు.

## మద్యం సేవించి వాహనాన్ని నడిపినచో కఠిన చర్యలు తీసుకుంటాం

ఎండపల్లి, ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామం లో అరైవ్, అలైవ్ కార్యక్రమం లో భాగంగా వాహనదారులకు అవగాహన సదస్సును నిర్వహించిన ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ సూచనల తో, ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యం లో 99 రోజుల ప్రజా పాలన లో భాగంగా సోమవారం రోజున అంబారిపేట గ్రామం లో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమం లో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ తగిన సూచ నలు తెలియజేశారు. రోడ్డు పైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, మద్యం సేవించి వాహనం నడుపరాదని, సీట్ బెల్ట్ తప్పకుండ ధరించాలని, అతివేగం నివారించడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లి దండ్రులు జాగ్రత్త పడాలని, ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామస్తులు అధికారులు అందరూ కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా ఒక రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయ బడింది ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యో గులు, మహిళలు కూడా సభ్యులు గా ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం అంబారిపేట గ్రామా శివారులో రోడ్ పక్కన చెట్ల పొదల్లను, గ్రామా పంచా యతి సిబ్బంది తో కలిసి తొల గించడం జరిగినది. ఈ కార్య క్రమం లో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవిన్యూ–ఇన్స్పెక్టర్ అన్వేష్, గ్రామా పంచాయతి కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, ఆశావర్కర్లు, కారోబార్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నట్లు వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.




## రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

గొల్లపల్లి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి
గొల్లపల్లి మండలం వేణుగుమట్ల గ్రామంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా సోమవారం "ప్రాణాలతో సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకోవడం" అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికి గ్రామ పంచాయతీ ఆవరణలో పోలీసు సిబ్బంది రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించి వాహనాలు జాగ్రత్తగా నడపాలని వాహనాలను అధిగమించే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని అంచనా వేసి దాటవేయలనీ మితిమీరిన వేగంతో వెళ్లి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని సూచించారు. తల్లి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వేణుగుమట్ల గ్రామం నుండి గొల్లపల్లి వెళ్ళే రహదారి పై మట్టి పోసి గుంతలు పూడ్చి రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్ల పొదలను పిచ్చి మొక్కలను జేసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ గౌడ్, కానిస్టేబులు వేణు, శ్రీనివాన్ ఎంఈఓ. చెరుకు రాజన్న, ఏఈ, హెచ్ఎం, పంచాయతీ కార్యదర్శి నక్క మహేష్, సర్పంచ్ నక్క స్రవంతి జమలాకర్, ఉప సర్పంచ్ గొల్లపెల్లి స్వామిగౌడ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

## రాజారాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు**

**- జగిత్యాల లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్న పార్టీ అధ్యక్షులు**



ఎండపల్లి, ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో సోమవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామం లో భారాస పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం జగిత్యాల లో జరిగే కెసిఆర్ భారీ బహిరంగ సభకు ఎండపల్లి మండలం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు వెళ్లి బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఎండపల్లి మండలం రాజరాంపల్లి లో మండల కార్యకర్తల సమా వేశం నిర్వహించడం జరిగింది మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం అలాగే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీలో చేరుతున్న శుభ సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తేదీ 20.04.202 సోమవారం రోజున సాయంత్రం 5 : 00 గంటలకు జగిత్యాల లో జరిగే బారి బహి రంగ సభకు హాజరై విజయ వంతం చేయవలసిందిగా పిలుపు నివ్వడం జరిగింది. ఈ సన్నాక సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, సర్పంచ్ గాదం భాస్కర్, ఉప సర్పంచ్ మేరుగు జానీ, గ్రామ శాఖ అధ్యక్షులు తనుగుల జగతి, ఉప్పు రాజయ్య, కొమ్ము సంజీవ్, గంధం తిరుపతి, చెల్పూరి లచ్చయ్య, చేరే శ్రవణ్, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మీనారాయణ, సుధగోని శ్రీనివాస్, గంధం రవి, పడిదం వెంకటేష్, పడిదం నారాయణ, ఎండి రియాజ్, ఆల్లే వెంకటేష్, కోడి గంగయ్య, గాజుల వెంకటేష్, ముక్తి చందు, ఇప్పల రాజు, దేవి నరేష్, నలువాల అరవింద్, మెరుగు జంపయ్య, ముక్తి మహేష్, కార్యకర్తలు పాల్గొన్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ తెలిపారు.

## పలు గ్రామాల లో రోడ్డు సేఫ్టీ కమిటీలు వేసి సభ్యులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై



ఎండపల్లి, ధర్మారం ఏప్రిల్ 13 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం పలు గ్రామాల లో అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా సోమవారం రోజున ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యం లో ధర్మారం మండలం లో పలు గ్రామాల లో దొంగతుర్తి, మేడారం గ్రామాల లో రోడ్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేసి కమిటీ సభ్యుల తో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో పలు గ్రామాల కమిటీ సభ్యులు, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ధర్మారం ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## నాగులమ్మ గుట్టకు నూతన పనులు ప్రారంభించిన సర్పంచ్



మెట్ పల్లి ఏప్రిల్ 13( ప్రజా కలం ప్రతినిధి )
మండలం లోనిజగ్గాసాగర్ లో ఉపాధిహామీ పథకములో 10.లక్ష ల తో నాగులమ్మ గుట్టకు కంధకాలు చేపట్టుట కొరకు మంజూరు అయినా నూతన పనులను ప్రారంభం చేసిన సర్పంచ్ పుల్ల సాయగౌడ్ జగన్ కూలీలతో మాట్లాడుతూ విపరీతమైన ఏండలు కొట్టుచున్నాయి కావున ఉదయం తొందరగా వచ్చి తొందరగా పోగలరాని. వడ దెబ్బలు వచ్చే అవకాశశీ ఉన్నది అయన అన్నారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్. వార్డ్ నెంబర్ నిమ్మల సాయమ్మ. ఫీల్డ్ అసిస్టెంట్ కోరం వినోద్ తదితరులు పాల్గొన్నారు

## పాషా, అజీమ్ లకు కాంగ్రెస్ అధ్యక్షుడి పరామర్శ



మెట్ పల్లి ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి ) కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి గత రెండు రోజుల క్రితం మరణించగా కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నందయ్య, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, లు పాషా, అజీమ్ ల ను పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట అల్లూరి మహేందర్ రెడ్డి, అందే మారుతి, షేక్ మహ్మద్, దాసరి బాబు, అబ్దుల్ రజాక్, ఖలీద్ తదితరులు ఉన్నారు.

## దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు..

మెట్ట్ పల్లి ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి )
మెట్ పల్లి పట్టణ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు శ్రీపాదరావుని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అనేక పదవులకు వన్నె తెచ్చిన నాయకుడని కొనియాడారు. శ్రీపాదరావు జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని కూన గోవర్ధన్ గారు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లెడ గంగాధర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సమీర్ సర్కార్, షాజబ్, ఇర్ఫాన్, రెహాన్, అషు, ఫైజ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. మండలంలోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆ గ్రామ సర్పంచ్ పుట్ల చంద్రశేఖర్ తెలిపారు. తమ గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మదన్మోహన్ కు గ్రామస్తుల తరఫున తాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అలాగే మండలంలోని బిక్కనూరు గ్రామంలో మూడో వార్డులో సోమవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ చాకలి సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ లక్ష్మి నారాయణ తెలిపారు. రేపు కళాశాల కు సెలవు కావడం వల్ల ముందు రోజు వేడుకలు జరిపామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంబేద్కర్ జీవితం గురించి తాను కష్టపడి చదివిన చదువు గురించి



విద్యార్థులకు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యం చంద్ర కాంత్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, దానిని రచించిన ఘనత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ దని గుర్తు చేసారు. కళాశాల IQAC కో ఆర్డినేటర్ డాక్టర్ శంకరయ్య మాట్లాడుతూ భారత దేశం లో ఎన్నో జాతులు మతాలు కులాల వారు జీవిస్తున్న ప్పటికి ఒకే కుటుంబం లాగ జీవించే స్వేచ్ఛ మనకు భారత రాజ్యాంగం ఇచ్చిందని, అందుకు కారణం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అని తెలిపారు. కళాశాల ఝఖజ కో ఆర్డినేటర్ శివ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చదువు తాను పొందిన డాక్టరేట్ పట్టాల గురించి వివరించారు. భారత రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు నాగనీక, డాక్టర్ బి. అరుణ్ కుమార్, డాక్టర్ గంగా రెడ్డి, డాక్టర్ సిద్దు రాజు, కృష్ణ ప్రసాద్, డాక్టర్ యస్. గోదావరి, శశిధర్, సంతోష్, చంద్ర కాంత్, రాణి,మోహిన్, సంగీత, కీర్తి స్వప్న, దశరథ్, మై మూద్ కళాశాల సూపరింటెండెంట్ వసంత లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా సాగర్ లో ఎన్సీడీ క్యాంపు నిర్వహణ...

కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అన్నా సాగర్ గ్రామంలో సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక పల్లె దవాఖానలో నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ క్యాంప్ నిర్వహించినట్లు మత్తమాల వైద్యాధికారి డాక్టర్ శరత్ కుమార్ తెలిపారు. ఈ క్యాంపులో రోగులకు బిపి షుగర్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు అలాగే సరైన డైట్ తీసుకోవాలని వ్యాయామం చేయాలని వారికి సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



## జీడీసీలో ఉత్సాహంగా సాగిన ఫేర్వెల్ పార్టీ




కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఇ. లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ, ప్రథమ సంవత్సరా విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డిగ్రీ తర్వాత పీజీ ఉస్మానియా విశ్వవిద్యాలయం లాంటి మంచి విద్యాలయాల్లో సీట్లు సంపాదించి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించా లాన్నారు. అంతేకా కుండా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మంచిర్యాల విద్యాసాగర్ మాట్లాడుతూ... ఈ రోజుల్లో అన్ని రంగాల్లో కూడా విద్యా వ్యవస్థలో విద్యార్థులతో పోటీపడి విద్యార్థినీలు, సమాజంలో మహిళలు పురుషులతో పోటీపడి ఉన్నత స్థాయిలో నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. అందరు కూడా మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగం తెచ్చుకొని మంచి భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ విద్యార్థులు నిత్య క్రమ శిక్షణతో ఉంటూ, ప్రతిక్షణం చదువు మీద శ్రద్ధ వహిస్తూ వారి సమయాన్ని వృధా చేయకుండా చదువుతూ పీజీ, ఉద్యోగాలకు సంబంధించిన సమాచా రాన్ని సేకరించడం చాలా గర్వకార ణమని విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ దశరథ్, గఫర్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. చంద్రకాంత్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, టి ఎస్ కే సి సమన్వయకర్త శివకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రో గ్రాం ఆఫీసర్లు ఎస్. చంద్రకాంత్, జి. రాణి, నాగనిక, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ సిద్దిరాజు, డాక్టర్ గంగారెడ్డి, శశిధర్, మోహిన్ సంగీత, కిరణ్ కుమార్, స్వప్న మహిముద్, వసంత లక్ష్మి, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ పట్ల ముంబై క్రైస్తవులు అప్రమత్తం




నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 13:
ది బాంబే కాథలిక్ సభ– ఓర్లెం యూనిట్ ఆధ్వర్యంలో "నా ఓటు నా హక్కు, నా ఓటును నేను ఎలా భద్రపర్చుకోవాలి'' నినాదంతో ఎస్. ఐ. ఆర్ (ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్) పై అవగాహన సదస్సు ఆదివారం మాలడ్లో నిర్వహించారు.

ఐతే ముంబైలో "ఎస్. ఐ. ఆర్" ప్రక్రియ మహారాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎస్. చోకలింగం నుంచి అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్న తరుణంలో తమ క్రైస్తవ పౌరులకు ఆ ప్రక్రియల గురించి, గుర్తుంచు కోవాల్సిన వివిధ రకాల ఫారాలు, సిద్ధంగా ఉంచుకోవాల్సిన పలు పత్రాలు, బూత్ స్థాయి అధికారిచే ఇళ్ల సందర్శనల గురించి అవగాహన కల్పించడానికి సదస్సు జరిగింది. ముఖ్యంగా 2002ఎన్నికల భాగంలో ఓటర్లు తమ తల్లిదండ్రులు తాతముత్తాతల పేర్ల వివరాలను వెతకడం ప్రారంభించాలి. ఎన్నికల సంఘం కోరిన విధంగా గరిష్ట పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎన్యూమరేషన్ ఫారం ఆన్లైన్లో నింపడానికి తమ యువత సీనియర్ సిటిజన్లకు సహాయం చేయాలని కోరారు. ఇదేగాకుండా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సంఘంతో సంప్రదింపులు జరపడం. ముసాయిదా కాపీ ప్రచురించబడి నప్పుడు తమ పేర్లను సరిచూసుకోవాలి.

విటానింటిని తమ సభ్యులకు సులభంగా అర్ధమయ్యేటట్లు సభ అధ్యక్షులు నార్బర్ట్ మెండోంకా, ప్రతినిధి డాల్ఫీ డిసౌజా "పవర్ పాయింట్ ప్రజెంటేషన్'' ఉపయోగించారు. కార్యక్రమంలో ఓర్లెమ్లోని అవర్ లేడీ ఆఫ్ లూర్డ్స్ చర్చి పారిష్ ప్రీస్ట్ ఫాదర్ అనిసెటో పెరీరా, అసిస్టెంట్ పారిష్ ప్రీస్ట్ ఫాదర్ రోనీవాజ్ ఉన్నారు.

## నిషేధిత ఆల్ఫాజోలం పట్టివేత...

### - ఇద్దరు నిందితుల అరెస్టు, పరారిలో ప్రధాన నిందితుడు




కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నిషేధిత 101 గ్రాముల ఆల్ఫాజోలమును స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి తెలిపారు. మరో ప్రధాన నిందితుడు పరారీ లో ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆయన తెలిపిన ప్రకారం ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి... ఎల్లారెడ్డి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పులి రమేష్, గండి మాసానీపేటకు చెందిన ఓలేపు రమేష్ ఇద్దరు స్నేహితులు. పులి రమేష్ తన వద్ద ఉన్న ఆల్ఫా జోలమును విక్రయించేందు కు కొత్తపల్లి గ్రామానికి చెందిన హసన్ పల్లి అనిల్ కుమార్ ను మధ్యవర్తిగా ఉపయోగించి దానిని విక్రయించాలని చూశాడు. ఈ క్రమంలో ఈ నెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పులి రమేష్ హాసన్ పల్లి అనిల్ కుమార్ ను కలిసి తన వద్ద కల్లులో కలపడానికి ఉపయోగించే నిషేధిత పదార్థమైన ఆల్ఫా జోలం ఉందని తెలిపాడు. దానిని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చేపర్తి ఈశ్వర్ గౌడ్ కు అమ్మేలా అతడిని రమేష్ ఒప్పించాడు. అలాగే అతడికి 5,000 రూపాయల పారితోషికం ఇస్తానని హామీ ఇవ్వడమే గాక ముందుగా 2000 రూపాయల నగదు అనిల్ కుమార్ కు అందజేశాడు. అనిల్ కుమార్ తిమ్మాపూర్ కు చెందిన ఈశ్వర్ గౌడ్ కు ఫోన్ చేసి తన వద్ద ఆల్ఫా జోలం ఉందని కొనుగోలు చేస్తావా అని అడిగాడు. దానికి ఈశ్వర్ గౌడ్ ముందుగా నమూన చూపించాలని కోరగా, ఇదే విషయాన్ని అనిల్ కుమార్ తిరిగి పులి రమేష్ కు తెలిపాడు. పులి రమేష్ తన వద్ద ఉన్న ఆల్ఫాజోలంను గండి మాసాని పేటకు చెందిన ఓలేపు రమేష్ ఇంటి వద్ద ఉంచినట్లు తెలిపి, అక్కడికి వెళ్లి తీసుకురావాలని అనిల్ కు సూచించాడు. ఈ డీల్ విజయవంతం అయితే తన వద్ద మరింత ఆల్ఫాజోలం ఉందని భవిష్యత్తులో మరింత డబ్బు సంపాదించవచ్చని అనిల్ ను పులి రమేష్ ప్రలోభ పెట్టాడు. దీంతో అనిల్ కుమార్ పులి రమేష్ కు చెందిన బజాజ్ సిటి 100 టిఎస్ 17 1022 అనే వాహనంపై ఓలేపు రమేష్ ఇంటికి వెళ్లి 101 గ్రాముల అల్పజోలం ప్యాకెట్ తీసుకున్నాడు. అనంతరం దానిని ఈశ్వర్ గౌడ్ కు చూపించేందుకు గండి మాసాని పేట గ్రామ గేటు వద్దకు అనిల్ వెళుతుండగా ఎల్లారెడ్డి పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. విచారణలో అనిల్ కుమార్ ఇచ్చిన సమాచారంతో పరారీలో ఉన్న ఓలెపు రమేష్ కోసం గాలింపు చేపట్టగా సోమవారం ఉదయం 9:30 గంటలకు గండి మాసాని పేట గ్రామంలోని అతని నివాసం వద్ద పోలీసులు రమేష్ ను అదుపులోకి తీసుకుని, అతడిని విచారించగా నేరాన్ని అంగీకరించడంతో అనిల్ కుమార్, ఓలెపు రమేష్ లను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామ న్నారు. ప్రధాన నిందితుడు పులి రమేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతనికోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును కేవలం 24 గంటల వ్యవధిలో చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన స్థానిక డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ రాజారెడ్డి, సిసిఎస్ సీఐ రామన్, ఎస్ఐ మహేష్, సిసిఎస్, స్థానిక పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## హుబ్లీలో ఎల్లారెడ్డి యువకుడి అదృశ్యం



కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన కడపల్ల లింగం అనే యువకుడు కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీలో తప్పిపోయినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన ప్రకారం ఈ నెల ఏడో తేదీన కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ జిల్లా గవర్నమెంట్ కిమ్స్ ఆస్పత్రి వద్ద అతడు తప్పిపోయాడన్నారు. ఎవరికైనా అతడి ఆచూకీ తెలిస్తే కంట్రపల్లి సురేష్ 9989451523 బత్తిని రాజు 798981198 కంట్రపల్లి సంజీవ్ కుమార్ 7093035652 నెంబర్లకు తెలియజేయాలన్నారు.

## ఇంటర్ ర్యాంకర్ కు ఆర్థిక సహాయం అందజేత...

కామారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం జిల్లా ప్రతినిధి : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన శెట్టి




వరలక్ష్మి ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యను అభ్యసించింది. ఇటీవల వెల్లడైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఎంపీసీ సెకండ్ ఇయర్ కాలేజీ స్థాయిలో ఆమె మొదటి ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ విషయం తెలుసుకున్న నాగిరెడ్డిపేట బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు లు వరలక్ష్మికి ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం ఆమె ఇంటికి వెళ్లిన వారు నాగిరెడ్డిపేట మండల బిజెపి నాయకురాలు కొండ మీరాతాయి ఇచ్చిన 5000 రూపాయల నగదును అందజేసి శాలువాతో సన్మానించారు. తనకు ఆర్థిక సాయం అందజేసిన బిజెపి మహిళా నేత కొండ మీరతాయి కి వరలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

## బెజ్జోర గ్రామంలో రైతు కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీంగల్:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 13:
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పరిధిలో సోమవారం బెజ్జోర గ్రామంలో రైతుకొనుగోలుకేంద్రం ప్రారంభం. భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరె నాగమణి స్వామి, కండే సురేంద్ర వివిధ గ్రామాల



సర్పంచులు చేతుల మీదుగా కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు పర్స అనంతరావు ,తోట సతీష్, సందీప్, బెజ్జోర కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దూరి భాస్కర్ కాంగ్రెస్ కార్యకర్తలు సర్పంచ్ ఉప సర్పంచ్ జిపిఓ కార్యదర్శి పాలకవర్గం వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ బాధ్యులు,యువకులు, మహిళా సంఘాల నాయకురాండ్రు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మద్దూరి భాస్కర్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్,ఉప సర్పంచులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులు వాడుకోవాలని ,ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని కోరారు. వార్డు సభ్యులు,గ్రామ విడిసి నాయకులు,యువకులు ,గ్రామ పెద్దలు ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.


## మహాత్మా పూలే నివాసానికి వెళ్ళి నివాళి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 13:
కవి రచయిత డైనమిక్ అంబేద్కరైట్ నాయకులు బి. ద్రవిడ్ మహరాజ్ గారు మహాత్మా జ్యోతిరావు పూలే నివసించిన మహారాష్ట్ర పూణేలోని నివాసానికి




వెళ్ళి నివాళి అర్పించిన గొప్ప అభిమాని. అయితే శనివారం ఉదయం స్వయాన పూణే సిటీలోని బిడేవాడ లోగల విప్లవ సూర్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల ఇంటికి వెళ్ళి ఆ పవిత్ర భూమిపై వారు చేసిన కార్యాల్ని నెమరు వేసుకున్నారు. కన్నీళ్ళు పెట్టుకున్నారు. ద్రవిడ్ మహరాజ్ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నాగసముద్రాల గ్రామ వాస్తవ్యులు. ప్రస్తుతం ముంబై వలసజీవుడు. తాను సివిల్ ఇంజినీర్ గా వీధి నిర్వహణలో ఉన్నారు. వీరు అనాడు ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) కన్వీనర్ గా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, నేడు బహుజన రాజ్య సాధన ఉద్యమంలో క్రియాశీల పాత్ర వహిస్తున్న విషయం బహుజన లోకానికి సుపరిచితులే. అయితే ముంబై మహానగరం నుంచి ప్రత్యేకంగా మహారాష్ట్రకు వెళ్ళి పూలే దంపతుల నివాసంలో 200వ జన్మదిన వేడుకలు జరపడం విశేషం.

## పట్టణ అధ్యక్షుని పదవికి రాజీనామా



వలిగొండ ఏప్రిల్ 13 ప్రజాకలం:వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీకి సేవలు చేసినట్లు,కానీ కొన్ని నా వ్యక్తిగత కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీకి పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు తను ప్రస్తుతం సిద్ధంగా లేనందున తను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.




## రోడ్డు ఆక్రమణలను తొలగించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

ప్రజాకలం /జగద్గిరిగుట్ట (ప్రతినిధి)ఏప్రిల్ 13:

చింతల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా సిపిఐ నాయకులు డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట 280 డివిజన్లో జగద్గిరిగుట్ట మెయిన్ రోడ్డు మరియు అవుట్ పోస్టునుండి హెచ్ఎంటి వెళ్లేదారిలో రోడ్డు విస్తరణ సందర్భంగా మిగిలిన భూమిలో షెడ్లు వెయ్యడం వల్ల వాహనాలను రోడ్డుపైన పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుందని గతంలో కొన్నిచోట్ల కూల్చివేతలు జరిగినప్పటికీ తిరిగి మళ్లీ వేసుకుంటున్నారని కావున వెంటనే తొలగించి ఫుట్పాత్ ను వేయాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా బీరప్ప నగర్ నుండి మగ్దుమ్ నగర్కు వేసిన రోడ్డు వల్ల సుమారు 10 ఫీట్ల వరకు స్థలం మిగిలిపోయిందని ఆ మిగిలిన స్థలం అక్కడి వారికే కేటాయిస్తామని చెప్పి కొంతమంది డబ్బులు వసూలు చేసినట్టు సమాచారం ఉందని అలాంటిది జరగకుండా గతంలో సిపిఐ పార్టీగా వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు లేదని ఇప్పటికైనా ఆ మిగిలిన స్థలంలో చెట్లను నాటి ప్రతి శుక్రవారం జరిగే మార్కెట్ను ఇక్కడ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు సిపిఐ నాయకులు కృష్ణ, ఇమామ్, సామెల్, రవి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి.

### అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 13.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి భూ సంబంధిత సమస్యలు, హౌసింగ్, ఆసరా పింఛన్లు మరియు ఇతర అంశాల పరిష్కారం కోరుతూ వచ్చిన మొత్తం 235 అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు మళ్లీ మళ్లీ అర్జీలు పెట్టుకునే పరిస్థితి రాకుండా సకాలంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ఏఓ రాజ్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ

పటాన్ చేరు ఏప్రిల్ 13 (ప్రజా కలం )ప్రతినిధి

పటాన్చెరు ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజిం ఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందన పురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్ లు మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.



## గజ్వేల్ నుండి అయోధ్య కు ద్విచక్ర వాహన యాత్ర

### అయోధ్య రామాలయం బలరాముని దర్శనం

గజ్వేల్ :13 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ చారి,తోట కిషోర్ చారి (దాతర్ పల్లి) సోమవారం ప్రయాగ్ రాజ్ ( సంగమేశ్వర్) చేసుకున్నారు.

అనంతరం అయోధ్య చేరుకుని, బలరాముని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ శనివారం (అహ్మదీపూర్) గజ్వేల్ నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి లోక కళ్యాణం కోసం, అందరూ బాగుండాలని,అయోధ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, నేడు (మంగళవారం)తిరుగు ప్రయాణం చేస్తామని వారు తెలిపారు

# విద్యార్థులకు సౌకర్యంగా హాస్టల్ గదులు నిర్మించాలి.

**- సంగారెడ్డి నియోజకవర్గంలో నూతనంగా నిర్మించనున్నహాస్టల్ భవనాల అంశ పై రివ్యూ చేసిన జగ్గారెడ్డి, నిర్మల**

**- వెలుగు ఆఫీసు ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న బీసీ గర్ల్స్ హాస్టల్ భవనాన్ని పరిశీలించిన జగ్గారెడ్డి.**

సంగారెడ్డి ప్రతినిధి
ఏప్రిల్ 13( ప్రజా కలం):

'విద్యార్థిని, విద్యార్థులు ఉండేందుకు నిర్మిస్తున్న హాస్టల్ భవనాలు, అందులో గదులు విశాలంగా నిర్మించాలి. గాలి, వెలుతురు సరిగా లేకుండా, ఇరుకిరుకు గదుల్లో ఎక్కువ మంది ఉంటే ఇబ్బందులు వస్తాయి. విద్యార్థులు కనీసం హాస్టల్ గదిలో కూర్చొని చెస్, క్యారమ్స్ లాంటి ఆటలు కూడా ఆడుకోలేని పరిస్థితులు తలెత్తుతాయి. నిర్మాణం చేసే క్రమంలో విశాలమైన గదులు ఉండేలా డిజైన్ చేయాల"ని జగ్గారెడ్డి, నిర్మల అధికారులకు సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నూతనంగా హాస్టల్ భవనాలు, అదనపు గదులు నిర్మించాలని నిర్ణయం తీసుకున్న క్రమంలో, వారు ఈ సూచనలు చేశారు.

నేరుగా వెళ్లి... నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించి!

విద్యార్థినీ విద్యార్థుల కోసం నిర్మించనున్న హాస్టల్ గదులు విశాలంగా ఉండాలని సమావేశంలో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సమావేశం ముగియగానే అడిషనల్ కలెక్టరు పాండు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీష్ తదితరులతో కలిసి వెలుగు ఆఫీసు ప్రాంగణానికి వెళ్లారు. అక్కడ ఇప్పటికే నిర్మాణంలో ఉన్న బీసీ గర్ల్స్ హాస్టల్ ను పరిశీలించారు. విద్యార్థినిలు బస చేసే గదులతో పాటు టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్, భవన ప్రాంగణాన్ని ఆయన క్షుణ్నంగా పరిశీలించారు. ఈ డిజైన్ బాగుందని, విద్యార్థినిలకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులతో అన్నారు.

కొత్త హాస్టల్ భవనాలూ..
ఇదే తరహాలో నిర్మించాలి!

వెలుగు కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న బీసీ గర్ల్స్ హాస్టల్ భవనం తరహాలో సంగారెడ్డి నియోజకవర్గంలో మిగతా హాస్టళ్లు నిర్మించాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. గదులు విశాలంగా, సౌకర్యవంతంగా ఉండాలని పదే పదే ఆయన అధికారులకు వివరించారు. విద్యార్థులు చదువుకోవడంతో పాటు చెస్, క్యారమ్స్ లాంటి ఆటలు కూడా ఆడుకునేందుకు ఇబ్బంది రాకుండా ఉండాలన్నారు. అవసరమైన నిధులను తాను ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు.

హాస్టల్స్ నిర్మాణంపై..
సంబంధిత అధికారులతో సమావేశం!

సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలు, ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, గర్ల్స్ జూనియర్ కాలేజీలకు చుట్టు పక్కల జిల్లాల నుంచి కూడా విద్యార్థులు వస్తుంటారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా హాస్టల్ వసతి లేకపోవడంతో చాలా వరకు అడ్మిషన్లు తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన జగ్గారెడ్డి, నిర్మల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని, అందుకు అనుగుణంగా హాస్టల్? భవనాలు, గదులు నిర్మించాలని వారు సూచించారు. ఈనెల 25 వరకు నిధుల ప్రతిపాదనలు తమకు అందించాలన్నారు.



నిధులు విడుదల చేయించాలని..
జగ్గారెడ్డికి దృష్టికి తెచ్చిన అధికారులు!

బీసీ గర్ల్స్ హాస్టల్ నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్ ఆయన దృష్టికి ఒక విషయాన్ని తీసుకొచ్చారు. ప్రస్తుతం నిర్మిస్తున్న హాస్టల్ భవనానికి మొత్తం రూ. 2. 9కోట్లు మంజూరయ్యాయన్నారు.

ఇప్పటి వరకు రూ. 1. 5కోట్ల నిధులు విడుదలయ్యాయన్నారు. మిగతా నిధులు కూడా వేగంగా విడుదలయ్యేలా చూడాలన్నారు. జగ్గారెడ్డి తక్షణమే స్పందించారు. తమ కార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. ఈ విషయమై అతి త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ విభాగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. బీసీ గర్ల్స్ హాస్టల్ భవనం నిర్మాణం శరవేగంగా పూర్తయ్యేలా అవసరమైన నిధులను విడుదల చేయించేలా చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు.

## హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం - డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్ :13 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి )

అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్- ప్రజ్ఞాపూర్ 16వ వార్డు అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, హనుమాన్ స్వామి ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని అలాగే వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం,కృషి చేస్తామని,గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా ముం దుకు సాగడం జరుగుతుందని,ఎన్నికల వరకు పార్టీలు అని,ఎన్నికల అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్,కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,నాయకులు సిద్ది బిక్షపతి,సుఖేందర్ రెడ్డి,గాడి పల్లి శ్రీనివాస్,మతీన్,జంగం రమేష్, వంటేరు కొండల్ రెడ్డి,పోచయ్య, హనుమద్ల నాగరాజు నేత,ప్రేమ్ కుమార్, దూబకుంట లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ 400 కె.వి సబ్ స్టేషన్ వద్ద 6 వ రోజు కరెంటోళ్ల సమ్మె

### విద్యుత్ ఆర్టిసన్,అన్ మ్యాన్డ్ మరియు పీస్ రేట్ కార్మికుల సమస్యల సాధనకై సమ్మె.




గజ్వేల్ :13 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత బుధవారం రోజు నుండి నిరవధిక సమ్మె చేపడుతున్నారు. ఈ సమ్మె సోమవారం రోజుకి ఆరవ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా గజ్వేల్ 400కేవీ సబ్ స్టేషన్ కొడకండ్లలో ఆరవ రోజు సమ్మె కొనసాగుతుంది. ప్రధాన డిమాండ్ల విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిజన్ కార్మికులకు ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలి,ఆర్టిసన్లకు అప్సెబ్ సర్వీస్ రూల్స్ (అంటే ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఆమ్ సర్వీస్ రూల్స్) అమలు చేయాలి. టి జి ఎన్ పి డి సి ఎల్ మరియు టి జి ఎస్ పి డి సి ఎల్ లలో అన్ -మాన్డ్ కార్మికు లను ఆర్టిసన్లాగా విలీనం చేసుకోవాలి. విద్యుత్ సంస్థల్లో 4-12-2016 తేదీ కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పని చేస్తూ ఇప్పటికి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా కొనసాగుతున్న వారిని గుర్తించాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం చెల్లించాలి 2026 పిఆర్సి వేతన సవరణ అమలు చేయాలి.

పెండింగ్ సెక్యూరిటీ వాళ్ళను ఆర్టిసన్ గా కన్వర్షన్ చేయాలి. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికులు డివిజన్ అధ్యక్షులు జైపాల్ రాథోడ్ ప్రధాన కార్యదర్శి తాడం యాదగిరి,ఉపాధ్యక్షులు బొద్దు సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి స్టేట్ మెంబెర్ హరీష్,జుబేర్,లింగం,వేముల రవి బాబు,ఎం.ప్రభాకర్,బాలకృష్ణ,హేమంత్ గిరిబాబు,యాదగిరి,రాము,గణేష్ మల్లమ్మ,లింగం,హేమంత్,గజ్వేల్ డివిజన్ ఆర్టిజన్ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



## మీర్ఖాన్పేట రెవెన్యూ మొత్తం 233 ఎకరాల భూమిని టిజిఐఐసి కోసం సేకరణ

### గ్రామ సభలో గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించిన గ్రామస్తులు

### కందుకూరు జగదీశ్వర్ రెడ్డి, కందుకూరు ఎమ్మార్వో

మహేశ్వరం, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం మీర్ఖాన్పేట రెవెన్యూ బేగరీ కంచ గ్రామపంచాయతీ లో సర్వే నెంబరు 221 నుంచి 248 సర్వేనెంబర్ వరకు మొత్తం 233 ఎకరాల భూమిని టిజిఐఐసి కోసం సేకరించడం కోసం బేగరీకంచ గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని కందుకూరు




జగదీశ్వర్ రెడ్డి, కందుకూరు ఎమ్మార్వో తెలిపారు. ఈ సర్వే నంబర్లలో మొత్తం 273 ఎకరాల భూమి దేవల్ శివాజీ పురాణాపూల్ కు సంబంధించిన దేవాలయానికి చెందిన భూమి. దీనిపై ఎన్నో ఏళ్లుగా అక్కడ ఉన్న రైతులు సాగు చేసుకుంటున్నారు ఆ భూమిని ఇప్పుడు టిజిఐఐసి కొరకు సేకరించడం కోసం ఈరోజు గ్రామ సభ జరిగింది . ఈ గ్రామ సభలో గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్నా మని భూమిని తీసుకుంటే తమకు జీవనోపాధి కోల్పోతామని తెలిపారు. అయితే హెచ్ఎండిఏ రోడ్ కు ఇవ్వడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. నష్టపరిహారం కూడా ఎక్కువగా ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్, టీజీఏసి డిజెడ్ఎం గ్రామ సర్పంచ్, కందుకూరు ఎమ్మార్వో ఇతర గ్రామ పెద్దలు ఆర్డిఓ ఆఫీస్ డి టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యం

### -డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్:13 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం సోమవారం గ్రామ సర్పంచ్ సర్పంచ్ ముంద్రాతి లక్ష్మీ కొండయ్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి హాజరై, లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆంక్షరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి,సుకెందర్ రెడ్డి,ఉపసర్పంచ్ చిన్నరాం జ్యోతి నర్సింలు,రిమ్మనగూడ సర్పంచ్ కరుణాకర్, వంటేరు కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్,వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేద్దాం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

**జిల్లా వ్యాప్తంగా 'అరైవ్--అలైవ్' అవగాహన కార్యక్రమాలు.**

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 13:( ప్రజా కలం):

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కలెక్టర్ చాంబర్లో 'రహ్-వీర్' మరియు ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి ప్రభుత్వం 'రహ్-వీర్' పథకం కింద రూ.25,000 వరకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు. క్షతగాత్రులకు సహాయం చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అపోహలను ప్రజలు విడనాడాలని, సమయానికి అందించే సహాయం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ఆమె అన్నారు. జిల్లాలో 'అరైవ్--అలైవ్' కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి అరుణతో పాటు రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కింద అనుపురంలో రోడ్డు భద్రతా కమిటీ ఏర్పాటు

వేములవాడ, ఏప్రిల్ 13: ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా అనుపురం గ్రామంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఐ.,




ట్రాఫిక్ ఎస్.ఐ సముద్రాల రాజు హాజరై గ్రామస్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామంలో ట్రాఫిక్ నియమాల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు అధికారుల సమక్షంలో ప్రత్యేకంగా రోడ్డు భద్రతా కమిటీను ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా చూపిస్తూ, హెల్మెట్ వినియోగం, అతివేగం నివారణ వంటి అంశాలపై ప్రజలకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా రహదారి నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాద రహిత గ్రామంగా అనుపురాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని గ్రామస్థులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని శృతికి ఘన సన్మానం

గజ్వేల్ :13 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ లో బాలేష్ కుమార్తె శృతి గీతాంజలి కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 991/1000 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణురాలు



అయిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపిన వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్, బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డ్ అధ్యక్షులు తాళ్ల నరేష్ గౌడ్,నాయకులు షాదుల్లా సిరాజ్,హజీరా,అనంతరం వారు మాట్లాడుతూ శృతి అభినందనలు తెలిపారు వార్డ్ లో శృతి లాంటి విద్యార్థులు అండగా నిలవాలని ఆకాంక్షించారు,శృతి ని ఆదర్శంగా తీసుకోవాలని బాగా చదవాలని సూచించారు రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# ఐలాపూర్ భూములను పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి..

- ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారికి శిక్షించాలి
-కబ్జాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేదాకా పోరాడుతాం...
-సిపిఎం నేత. కే రాజయ్య డిమాండ్..



ఐలాపూర్ లో కూల్చివేతలను పరిశీలిస్తున్న సిపిఎం నేత కే రాజయ్య...



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో ఐలాపూర్ ప్రభుత్వ భూములు పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం నాడు ఐలాపూర్ లోని హైడ్రా కూల్చి వేసిన అపార్ట్మెంట్ను ను మరియు ఫామ్ హౌస్ ను, ఇతర వాటిని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలాపూర్ లో ఎనిమిది వందల అరవై ఒక్క ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఐలాపూర్ ప్రాంతంలో మొత్తం 1265 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని ప్రభుత్వ రికార్డులో ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఎనిమిది వందల అరవై ఒక్క ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొనిందని ఆయన అన్నారు.

ఇది మంచి పరిణామం అని ఆయన అన్నారు, స్వాధీనం చేసుకున్న భూమిని పేదలకు ఇండ్ల స్థలాలకు కేటాయించి, పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ భూము లు పేదలకు దక్కేదాకా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. పేదలకు ఇళ్ల స్థలాలు లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, పటాన్చెరు ప్రాంతంలో అనేక మంది పేదలు వలసలు వచ్చి కొన్ని సంవత్సరాలు ఇక్కడే ఉన్నప్పటికీ, ప్రభుత్వము ఇళ్లస్థలాలు ఇవ్వకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు, ఒకపక్క ప్రభుత్వ భూమి లేదని ప్రభుత్వం గతం నుంచి చెబుతున్నాయని ఆయన గుర్తు చేశారు, కానీ కొన్ని వందల ఎకరాలు, వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతే ఎన్ని రోజులపాటు గాఢ నిద్రలో పోయాయని ఆయన అన్నారు, పటాన్చెరు ప్రాంతం మినీ భారతదేశంలోగా ఉంటుందని ఆయన అన్నారు.

ఈ ప్రాంతాల్లో వారందరికీ కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే భూకబ్జాలకు పాల్పడే నిందితుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఉక్కు పాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమిను ఇస్తాను సారంగా గజ్జలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. బెదిరింపులకు పాల్పడి ప్రభుత్వ భూమిని కబ్జా లకు పాల్పడినారు అని అన్నారు. కబ్జాలకు పాల్పడే వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు కచ్చితంగా చట్టాలను పాటించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడి సహకరిస్తున్నారని ఆయన అన్నారు. అధికారుల తప్పిదాలుంటే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.!

- అక్రిడేషన్ కమిటీ సభ్యుల ప్రతి పాధన...
-సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.
- త్వరలో అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించ నున్నట్లు తెలిపారు.




సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా లో నూతనంగా ఏర్పడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో గురించి ఆరా తీశారు. సంగారెడ్డి జిల్లా ఆక్రిడేషన్ కమిటీ సభ్యులు బండారు యాదగిరి , ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో చాలా సంవత్సరా లుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో , మండలాల్లో అర్హులు చాలామంది ఉ న్నారని చెప్పారు.వీరందరికీ కూడా సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తే బాగుంటుందని వివరిం చారు. జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో , ఉర్దూ , ఇంగ్లీష్ పత్రికలలో అనేకమంది నిత్యం వార్తలు రాస్తున్నారని చెప్పారు.

ఇటీవల కాలంలో స్థానికంగా కూడా కొత్త పత్రికలను ఏర్పాటు చేశారని చెప్పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్తలు ప్రసారం అవుతున్నాయని అన్నారు. వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తులు చేసుకుంటున్నారని అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరఫున లభించే గుర్తింపు కార్డుగా అక్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేశారు ?ఇంకా ఎంత మంది దరఖాస్తు చేసే అవకాశం ఉన్నది ?అని అడిగారు. జర్నలిజం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పేర్లను ప్రతిపాదిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియన్ తరపున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కె ఫైసల్ లకు బండారు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. డిపిఆర్ఓ విజయలక్ష్మి తో పాటు సభ్యులుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీధర్, వై ప్రభాకర్, జి ప్రభాకర్, ఆరిఫ్, అక్రముద్దీన్, మురారి, సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.




# ఒకవైపు కరెంటు కోత మరోవైపు దోమల బెడద

- దోమల బెడదతో ఇబ్బంది పడుతున్న రావిరాల గ్రామ ప్రజలు
- పట్టించుకోలేదు తుక్కుగూడ జిహెచ్ఎంసి అధికారులు
- గ్రామంలో దోమల మందు కొట్టాలని అధికారులకు ఆలోచన రావడం లేదా
-దోమల బెడద లేకుండా అధికారులు దోమల మందు కొట్టాలి గ్రామస్తుల విజ్ఞప్తి

మహేశ్వరం, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

ఒకవైపు కరెంటు కోత మరోవైపు దోమల బెడద తో రావిరాల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న తుక్కుగూడ జిహెచ్ఎంసి అధికారులు



పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దోమలు విపరీతంగా పెరిగాయని దోమలు పుట్టడంతో దురద పెడుతుందని లేనిపోని రోగాలు వస్తాయని గ్రామ ప్రజలు భయాందోళన గురవుతున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు కనీసం దోమల మందు కూడా కొట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు. చిన్నపిల్లలు దోమల బెడదతో ఇబ్బందులు రోగాల పాలు అవతారేమో అని తల్లిదండ్రులు భయపడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రతిరోజు సాయంత్రం దోమల మందు కొట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాల

**990/1000 మార్కులతో కళాశాల టాపర్ గా కార్తీక్**

**ఎక్కువమంది విద్యార్థులకు 900 పైగా మార్కులు**

**మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ**

మహేశ్వరం, ఏప్రిల్ 12,(ప్రజా కలం)

ఇంటర్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు అత్యుత్తమ పలితాలను సాధించారని మహాత్మా జ్యోతిబా



పూలే బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు.మహాత్మా జ్యోతి బా పూలే బిసి గురుకుల పాఠశాల, మహేశ్వరం గేట్ క్యాంపస్ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.2025-26 ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫోటోలు ఇందులో ఉన్నాయి.వివిధ విద్యా విభాగాలైన ఎంపీసీ, బైపీసీ, హెచ్ ఈ సి, సీఈసీ,ఎం ఈ సి నుండి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు."ఎక్కడ ఉత్తమ సాధనతో కలుస్తుందో" అనే నినాదంతో విద్యాసంస్థ విద్యార్థుల విజయం సాధించారు.కార్తీక్ ఎంపీసీ 990/1000,తరుణ్ ఎంపీసీ 979/1000, హనుమంతు ఎంపీసీ 977/1000,మోహన్ బైపీసీ 971/1000,కార్తీక్ బైపిసి 956/1000, బన్నీ హెచ్ఈసి 927/1000,పూజిత్ సీఈసీ 916/1000,సిద్ధార్థ్ సీఈసీ 897/1000,శివ సీఈసీ 913/1000,రామంజి ఎంపీసీ 467/470, వీరేష్ ఎంపీసీ 465/470,మల్లికార్జున్ బైపీసి 435/440, శ్రీశాంత్ బైపీసీ 432/440,చందు బైపీసీ 432/440, యశ్వంత్ మహారాజ్ హెచ్ఈసి 493/500, శివ హెచ్ఈసి 491/500,మనోజ్ కుమార్ ఎం ఈ సి 491/500,మోహన్ ఎం ఈ సి -× 487/500, జశ్వంత్ సి ఈ సి 474/500, సాయి తేజ సీఈసీ 470/500,గోపాలకృష్ణ ఎంపీసీ 462/470, హరిబాబు ఎంపీసీ -× 462/470 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.

# తిరుమల నగర్ పాత 26వ డివిజన్ లో కంకర పూసి వదిలేశారు

**నెలలు గడుస్తున్న రోడ్డు వేయని వైనం**

**వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని అధికారులు**

**వెంటనే రోడ్డు వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలి**

**బిఆర్ఎస్ బడంగ్ పేట పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి**



మహేశ్వరం, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట జిహెచ్ఎంసి పరిధిలో తిరుమల నగర్ పాత 26వ డివిజన్ సాయిబాబా గుడి టెంపుల్ ముందు గత రెండు నెలల ముందు సిసి రోడ్డు వేయడానికి రెడ్ మిక్స్, కంకర వేసి వదిలేశారని నెలలో గడుస్తున్న రోడ్డు వేయడం లేదని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ బడంగ్ పేట పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ కంకర వేసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందు ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదానికి గురవుతున్నారని అయినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని అధికారులకు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని వాహనదారులకు ఇబ్బంది లేకుండా రోడ్డు వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని రామిడి రాంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, పుల్లారెడ్డి శ్రీనివాస్, నవీన్,నరేందర్ రెడ్డి జరిగింది.

# వర్షకాలానికి ముందే సింగూర్ డ్యాం పనులు పూర్తి చేయాలి

## -మంత్రి దామోదర్ రాజనర్సింహ.- పనుల్లో రాజీ లేదు...

## -గడువులోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించిన మంత్రి దామోదర్



సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా కలం ): వర్షకాలం ప్రారంభమయ్యే లోపు సింగూర్ డ్యాం మరమ్మత్తులు పూర్తి చేయాలని, నీటి నిల్వకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం పుల్కల్ మండలంలో సింగూర్ డ్యాం మరమ్మత్తులు, సింగూర్ కాలువల లైనింగ్ పనులను వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి,ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పనులలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి స్పష్టంగా ఆదేశించారు. బస్వాపూర్ కాలువ లైనింగ్ పనులను కూడా పరిశీలించిన మంత్రి, నీటి పారుదలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. సింగూర్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్ మధ్యలో ఐలాండ్ అభివృద్ధి, టూరిజం పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు..అనంతరం పుల్కల్ మండలంలోని బస్వాపూర్‌లో 31 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను మంత్రి పరిశీలించారు. సుమారు రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థ పనులను వేగవంతం చేసి, వచ్చే విద్యాసంవత్సరానికి ముందుగానే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు కలెక్టర్ పాండు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరింగ్ అధికారిని రాజమ్మ, డిఈఈ జై భీమ్, డిప్యూటీఈఈ నాగరాజు, టీ ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి డీఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజు, ఏఈ మల్లప్ప, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికో..?

## ఏ సామాజిక వర్గానికి దక్కుతుందో..?

చిగురుమామిడి,ఏప్రిల్ 13( ప్రజా కలం ప్రతినిధి ):

తెలంగాణలో పది సంవత్సరాల తర్వాత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ,కేవలం ప్రభుత్వ పాలనకే పరిమితం కాకుండా పార్టీ యంత్రాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేసే పనిలో పడింది. పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే మండల స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది.పార్టీని గాడిలో పెట్టేందుకు మార్చి 15 నాటికి మండల అధ్యక్షుల ఎంపిక, మండల కమిటీల ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు. మార్చి 25 నాటికి మొత్తం మండల స్థాయి కమిటీల నియామక ప్రక్రియ ముగియాలి. అలాగే మార్చి 30 నాటికి గ్రామ పంచాయతీ, పట్టణ అధ్యక్షులు, వారి కమిటీల ఎంపిక పూర్తి కావాలని నిర్దేశించారు. కానీ ఇప్పటివరకు మండల, గ్రామ కమిటీలు పూర్తి కాకపోవడంతో కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో చిగురుమామిడి మండలం గత అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించి నియోజకవర్గంలోనే మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మిగిలింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి కోసం అనుభవము,దమ్మున్న లీడర్ కోసం వెతుకుతుందా.గ్రామంలో అన్ని కులాలు,మతాలను సమానంగా గౌరవిస్తూ ముందుకు తీసుకెళ్లే నాయకత్వం ఏర్పడితే పార్టీ మరింత స్పష్టంగా నిలబడే అవకాశం ఉంది. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో మండలంలో 17 గ్రామ పంచాయతీల గాను ఆరుగురు సర్పంచులు గెలుపొందగా ఇద్దరు సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మొత్తం ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గ్రామపంచాయతీలకు సర్పంచులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని విజయతీరాలకు చేర్చాలంటే అనుభవం గల,ఒక సమర్థవంతమైన నాయకునికి పార్టీ మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల ప్రజలు కోరుకుంటున్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే కాంగ్రెస్ ప్రాథమిక లక్ష్యంగా ఈ సంస్థాగత మార్పులు, చేర్పులు చేస్తున్నట్టు సమాచారం. మండల స్థాయిలో కమిటీలు బలంగా ఉంటేనే ఓటర్లను నేరుగా చేరుకోవడం సాధ్యమవుతుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలన్నా, స్థానికంగా పార్టీ పట్టు కోల్పోకుండా ఉండాలన్నా మండల స్థాయి నాయకత్వం కీలకం. కొత్తగా నియమితులయ్యే మండల అధ్యక్షులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాల్సి ఉంటుంది.

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ మండల స్థాయి పునర్వ్యవస్థీకరణ కేవలం పదవుల భర్తీ మాత్రమే కాదు.ఇది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2028 ఎన్నికలకు బలమైన పునాది వేస్తుందని అంచనా వేస్తున్నారు. కేడర్‌లో జవజీవాలు నింపడం ద్వారా ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడమే కాకుండా, అధికార పార్టీగా తన బలాన్ని నిరూపించుకోవాలని దమ్మున్న లీడర్ ను మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎదురుచూస్తున్నట్లు సమాచారం.ఏప్రిల్ 30 నాటికి ఈ ప్రక్రియ పూర్తయితే,మే నుండి తెలంగాణ కాంగ్రెస్ సరికొత్త ఉత్సాహంతో క్షేత్రస్థాయిలో కనిపించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం .

### మండల అధ్యక్ష పదవి రేసులో..

సామాజికంగా వివిధ వర్గాలకు చెందిన నాయకులు గీకురు రవీందర్, పూదరి వేణు గోపాల్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి, అందే సురేష్, బోయిని వంశీకృష్ణ తదితరులు మండల అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు సమాచారం.అందరికి అందుబాటులో ఉంటూ, పార్టీని సమర్థవంతంగా నడిపించే సత్తా ఉన్న నాయకునికి అధ్యక్ష పదవి అప్పగించాలని పార్టీ క్యాడర్ ఆశిస్తుండగా మరి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎవ్వరిని ఎంపిక చేస్తారో వేచి చూడాల్సిందే.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలి

## బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 13,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు ఫేర్వెల్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వారు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కాలేజీ 90 శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని, చదువుతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకుంటే వారు జీవితంలో విజయాలు సాధించగలరని సూచించారు. తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసుకుంటూ, తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సిహెచ్. ప్రసాద్, నాయకులు పెద్దబాయి ఆనంద్ రెడ్డి, సుర్ణగంటి అర్జున్ , రామిడి రామిరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, కోఆర్డినేటర్లు రామరాజు, వెంకటరెడ్డి, జ్యోతి, నరసింహ , నరసింహరాజు, అలాగే రేవతి, విజయశ్రీ, సుష్మిత, సురేష్ బాబు, వెంకన్న, రోహిత్ కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డా నందిని సిధా రెడ్డికి అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మల్కాజిగిరి,ఏప్రిల్ 13(ప్రజా కలం ప్రతినిధి)

ప్రముఖ కవి రచయిత సాహితి వేత్త డా నందిని సిధా రెడ్డి కి ఇటీవల అనిమేష రచనకు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార లభించిందన సందర్భంగా తెలంగాణ ప్రజా కవి,తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డా నందిని సిధా రెడ్డి ని అక్షర కౌముది సంస్థ పక్షాన వారికి శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారిని సన్మానించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ,వ్యవస్థాపక అధ్యక్షులు డా తులసి వెంకట రమణా చార్యులు, ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి,కోశాధికారి బచ్చల మాధవి,సభ్యులు ముదిగొండ సంతోష్ కుమార్ శర్మ,రాజీవతదితరులు పాల్గొన్నారు.

# గుంట నక్కల చేతుల్లో బిఆర్ఎస్ పార్టీ బంది అయ్యింది

## కవితను విమర్శించి చేతగానితనాన్ని బయట పెట్టుకున్న కేటీఆర్

## కవిత జైలుకెళ్లి పార్టీ అధినేత కేసిఆర్ పరువు కాపాడింది



గజ్వేల్ :13 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చూస్తుంటే పార్టీ గుంట నక్కల చేతుల్లో బందీ అయినట్లు అర్థమవుతుండగా,జాగృతి అధ్యక్షురాలు కవితను విమర్శించి ఆయన కేటీఆర్ తన చేతగానితనాన్ని బయట పెట్టుకున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు.సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి మనుగడ కష్టం కావడంతోనే కవిత సాహసోపేత నిర్ణయం తీసుకుందని తెలిపారు. అయితే తప్పులను సరిదిద్దుకుంటామని కేటీఆర్ అంటుండడంతో పార్టీ ఓటమికి తామే బాధ్యులమని ఒప్పుకున్నట్లు అయ్యిందని ఎద్దేవా చేశారు.

తండ్రిని ఏడిపించొద్దు అనే వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన నాయకత్వ పటిమ, ఆయనలోని బేలతనశీ, చేతగానితనాన్ని బహిర్గతం చేసిందని చెప్పారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర మనోవేదనలో ఉన్నారని చెప్పడంతో పార్టీ పతనావస్థకు చేరిందనడానికి ఒక స్పష్టమైన నిదర్శనమని అన్నారు.ఈ దారుణమైన పరిస్థితి వస్తుందని కవిత గత ఏడాది కిందటే హెచ్చరిస్తూ కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరినట్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఎంత మొత్తుకున్నప్పటికీ కేటీఆర్ పట్టించుకోలేదని, ఫలితంగా పార్టీ గుంట నక్కల చేతుల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు.తన చేతగానితనాన్ని జాగృతి అధ్యక్షురాలు కవితపై నెట్టడం తగదని,కేసీఆర్ మానస పుత్రికగా పెంచుకున్న ఉద్యమ పార్టీని, ఈ దయ్యాలు చెరబట్టి జనానికి దూరం చేస్తుంటే కెసిఆర్ తట్టుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ స్వార్థం కోసం పార్టీని బలిపెడతారని,అవసరమైతే తండ్రీకొడుకులను కూడా బలి తీసుకుంటారని కవిత వివిధ సందర్భాల్లో చెప్పినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కవితకు పెరుగుతున్న ప్రజాదరణ దృష్టిలో పెట్టుకొని 'జైలుకు వెళ్లిన వాళ్లంతా సీఎంలు కాలేరు' అని కేటీఆర్ తన అక్రోశాన్ని వెళ్ళగక్కినట్లు చెప్పారు.తండ్రి కెసిఆర్ ను రాజకీయంగా కాపాడడానికి ఆడబిడ్డ జైలు జీవితం గడిపితే త్యాగమని అనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైఫల్యాల పరంపరతో ఇంటి ఆడబిడ్డ కవితను దూరం చేసుకున్న కేటీఆర్ ఇప్పుడు పార్టీని కూడా చేజార్చుకుంటున్నట్లు విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా కవిత 20 ఏళ్లుగా చేసిన ఉద్యమాలు, పోరాటాలు ప్రస్తుతం గుర్తుండకపోగా,కమీషన్ల కోసం పాకులాడే ఫక్తు రాజకీయ పార్టీగా మారిశీదని ఆరోపించారు.సంపూర్ణ వికాస తెలంగాణ కోసం కవిత సాగిస్తున్న ఈ ప్రయాణానికి కేటీఆర్ మద్దతు ఇవ్వడం తప్ప చేయగలిగిందేమీ లేదని వివరించారు.

# ప్రపంచమేధావి భారత దేశంలో కొందరివాడు ఎలా అయ్యాడు..

## - బాల్యం నుంచి రాజ్యాంగ శిల్పిగా... సమానత్వానికి అంబేడ్కర్ జీవితం మార్గదర్శి

## బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దివాస్ గా గుర్తించిన ఐ.రా.స.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తేనే నిజమైన జయంతి జరుపుకున్నట్టు.

సిద్ధిపేట ప్రజాకలం ఏప్రిల్ 13.

భారతదేశంలో జన్మించినది మొదలు అడుగడుగునా అవమానాలు వివక్షత అంటరానితనం ఎదురుకొని మొక్కామని దీక్షతో ప్రపంచానికే విజ్ఞాన గనిగా ఎదిగి దేశానికి మార్గనిర్దేశం చూపిన మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్. ప్రపంచంలో 150 పైగా దేశలలో అంబేద్కర్ జయంతి గొప్పగా నిర్వహిస్తారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలలో అంబేద్కర్ విగ్రహాలు ప్రతిష్టించి గౌరవిస్తారు. ఐక్యరాజ్యసమితి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దివాస్ గా జరుపుకోవాలని నిర్ణయించింది. అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధిస్తే భారతదేశంలో మాత్రం కొన్ని వర్గాలకే పరిమితం చేశారు. వాస్తవానికి అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలు, శ్రామికులు, రైతులు, కార్మికులు బడుగు బలహీన వర్గాలు కులమత వర్గ బేధ లేకుండా సబ్బండ వర్గాల కోసం పోరాటం చేసి హక్కులు సాధించి పెట్టాడు. కార్మికులకు 12 గంటలు నుంచి 8 గంటల పని గంటలు అంబేద్కర్ కృషి వల్లనే. సమాజంలో జీవించే సకల జీవరాశికి కూడా ఈ దేశంలో జీవించే హక్కు కల్పించాడు. ఇది గుర్తించక కేవలం కొన్ని వర్గాలకే అంబేద్కర్ ను పరిమితం చేయడం దౌర్భాగ్యకరం. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన బాల్యం నుంచి ప్రారంభమైన పోరాట జీవితం, సమాజ మార్పుకు చేసిన కృషిని ఒక్కసారి గుర్తు చేసుకుందాం.

**బాల్యం నుంచి అంటరానితనం మధ్య పెరిగిన బాలుడు**

అంబేద్కర్ గారు 1891 ఏప్రిల్ 14న జన్మించారు. చిన్నప్పటి నుంచే కులవివక్షను ఎదుర్కొన్నారు. పాఠశాలలో ఇతర పిల్లలతో కలిసి కూర్చోనివ్వకపోవడం, తాగునీళు కూడా ఇవ్వకపోవడం వంటి అనుభవాలు ఆయనను తీవ్రంగా కలిచివేశాయి. "నీళు కూడా తాగనీయని రోజులనుంచి దేశానికి చట్టాలు రాసిన స్థాయికి ఎదిగాడు" అన్నది నిజం.

**విద్యాభ్యాసం – ప్రపంచాన్ని అలరించిన ప్రతిభ**

అన్ని అవరోధాల మధ్య అంబేద్కర్ గారు చదువును ఆయుధంగా తీసుకున్నారు. ముంబైలో చదువుకొని, తరువాత విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించారు.అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఉన్నత చదువులు, ఇంగ్లాండ్‌లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్థిక శాస్త్రం పూర్తి చేసి గొప్ప పండితుడిగా నిలిచారు. "చదువే ఆయుధం అని చూపించినోడు బాబాసాహెబ్".

**మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు**

మహిళలు కూడా సమాన హక్కులు పొందాలని అంబేద్కర్ గారు గట్టిగా పోరాడారు. ఇందుకోసం ఆయన హిందూ కోడ్ బిల్లును తీసుకొచ్చారు. ఇందులో మహిళలకు ఆస్తి, వివాహ, విడాకుల హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారు.ఈ బిల్లును ఆధిపత్య మనువాద భావజాలంతో పార్లమెంటులో చట్టం కాకుండా అడ్డుకుంటే, మహిళల నైతిక అభివృద్ధే దేశ అభివృద్ధిగా భావించి మహిళలకు న్యాయం చేయలేని నేను న్యాయశాఖ మంత్రి పదవికి అనర్హుడనని 1951 సెప్టెంబర్ 27న న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

**పూనా ఒప్పందం -- దళితుల రాజకీయ హక్కులు (24-09-1932).**

దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని అంబేద్కర్ గారు డిమాండ్ చేశారు. అయితే గాంధీజీ నిరాహార దీక్ష చేయడంతో, చివరికి చర్చల ద్వారా 1932 సెప్టెంబర్ 24న పూనా ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ద్వారా ప్రత్యేక నియోజకవర్గాల బదులుగా సాధారణ నియోజకవర్గాల్లోనే దళితులకు రిజర్వ్ సీట్లు కల్పించబడ్డాయి.

**ఓటు హక్కు -- అందరికీ సమాన హక్కు**

దేశ భవిష్యత్తు కోసం ఓటు హక్కు ఎలా ఉండాలి అన్న దానిపై 1932 లో నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జవహర్ లాల్ నెహ్రూ భూమి ఉన్న వారికి ఓటు హక్కు ఉండాలని, గాంధీజీ డిగ్రీ చదివిన వారికి ఓటు హక్కు ఇవ్వాలని, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆదాయ పన్ను చెల్లించే వారికి ఓటు హక్కు కల్పించాలనీ సూచించారు. కానీ భారత దేశం ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిని ప్రజాస్వామ్య దేశం అనిపించుకోవాలి అంటే కులమత, వర్గం, ధనిక పేద అని బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించడంతో భారత పౌరులకు ఓటు హక్కు కల్పించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఒకే విలువ ఉంటుంది.ఇదే నేటి సార్వత్రిక ఓటుహక్కుగా అమల్లోకి వచ్చింది.

**రిజర్వేషన్లు – వెనుకబడిన వర్గాలకు బలం**

సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ గారు రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలు చేర్చారు.

ఆర్టికల్ 340 -- బీసీల అభివృద్ధి.


ఆర్టికల్ 341 -- ఎస్సీ కులాల గుర్తింపు.

ఆర్టికల్ 342 -- ఎస్టీ కులాల గుర్తింపు.

ఇటీవల ఉన్న జనాభా కంటే అధిక శాతం రిజర్వేషన్ పొందుతున్న ఈడబ్ల్యుసి రిజర్వేషన్ కూడా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సాధ్యం అయ్యింది.

ఇలా రిజర్వేషన్ వ్యవస్థకు పునాది వేశారు..

ఇలా చెప్పుకుంటూ పోతే అంబేద్కర్ దేశంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం, రక్షణ కోసం తన జీవితాంతం కడుపేదరికం అనుభవిస్తూ, భార్య బిడ్డలను కోల్పోయి దేశ ప్రజల కోసం త్యాగం చేస్తే అతడిని కొన్ని వర్గాలకే పరిమితం చేయడం మన దేశం ఆయనకు ఇస్తున్న గౌరవం.. అంబేద్కర్ కలలుగన్నా సమసమాజం స్థాపన కలగానే మిగిలిపోతుంది.. నేటి వరకు కూడా కులాలు, మతాల పేరు నిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పై దాడులు జరుగుతూనే ఉన్నాయి.



అంబేద్కర్ చెప్పినట్టు రాజ్యాధికారంలోకి రాని జాతులు అంతరించిపోయాయి అని, దేశ జనాభాలో నూటికి 85 శాతం ఉన్న బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలంటే ఈ ఏకం కావాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ వారసులమని చెప్పుకునే వ్యక్తులు, ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడం కాదు... ఆయన ఆశలను ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి...

**పుట్ట రాజు**
**రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.**

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com